

# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట

## ఏసీబీ వలలో సర్వేయర్

**రూ.8వేల లంచం తీసుకుంటూ పట్టుబడిన సర్వేయర్ వాస్యనాయక్**



ఏసీబీ అధికారులకు పట్టుబడిన సర్వేయర్

**కల్వకుర్తి, జనవరి 20 ప్రభాతవార్త:** కల్వకుర్తి ఆర్డీఓ కార్యాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న వాస్య నాయక్ వెల్దండ మండలం లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన సిరాజ్ వద్ద రూ.8వేల లంచం తీసు కుంటూ శనివారం రాత్రి డీఎస్పీ శ్రీకృష్ణగౌడ్ బృందరెడ్ హ్యాండెడ్‌గా పట్టుకు న్నారు. డీఎస్పీ శ్రీకృష్ణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... వెల్దండ మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సిరాజ్ తనకున్న 3 ఎకరాల వ్యవసాయ భూమిని కొలతలు చేయాలని వెల్దం డ మండల తహసీల్దార్‌కు 20 మార్చి 2022 నాడు ధరఖాస్తు చేసుకోగా మండల సర్వేయర్ వచ్చి సర్వే చేసి రిపోర్టును సదరు రైతుకు అందించారు. సర్వేయర్ ఇచ్చిన రిపోర్టుతో తనకు నమ్మకం కలుగకపోవడంతో ఓ ప్రైవేటు సర్వేయర్‌తో సర్వే చేయిస్తే 3 ఎకరాలకు గాను 10 గుంటల భూమి తక్కువగా ఉందని రిపోర్టు ఇచ్చాడు. దీంతో అతను తిరిగి 07 జూలై 2023న ఆర్డీఓ కార్యాలయంలో సర్వే కోసం ధరఖాస్తు చేసు కున్నాడు. ఆర్డీఓ సూచనల మేరకు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సర్వేయర్ వాస్యనాయక్‌ను సర్వే చేయమని సూచించడంతో వాస్యనాయక్ సదరు రైతు పొలాన్ని సర్వే చేసి పంచా నామా కాపీని అందించలేదు. పంచానామా కాపీ అందించాలని రైతు కోరితే రూ.10 వేలు ఇస్తేనే పంచానామా కాపీ ఇస్తానని, లేకపోతే ఇవ్వనని చెప్పాడు. తిరిగి ఈ నెల 18న వెళ్లి డబ్బులు ఏమైనా తగ్గించుకోండి అని అడుగగా రూ.2వేలు తగ్గించుకొని రూ.8వేలు ఇచ్చి పంచానామా కాపీని తీసుకెళ్లమని సూచించడంతో చేసేదేమి లేక ఏబీసీ అధికారులను సంప్రదించాడు. సిరాజ్ అడిగిన 8వేలను సమకూర్చి శనివారం సిరాజ్‌కు డబ్బులుఅందించి వాస్యనాయక్‌కు అందించాలని సూచించడంతో సాయంత్రం 4 గంటలకు సిరాజ్ వాస్యనాయక్ డబ్బులు అందించారు. అనంతర వాస్యనాయక్‌ను డీఎస్పీ శ్రీకృష్ణగౌడ్ బృందం ఆధ్వర్యంలో పట్టుకొని అతని నుంచి 8వేలు స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. స్పెషల్ కోర్టు నాంపల్లిలో వాస్య నాయక్‌ను హాజరు పరుస్తామని, ఎవరైన ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే 1064 ను సంప్రదించాలన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలించాలి

● నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 20 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీ య బాలిక దినోత్సవం భేటీ బచావో బేటీ పడావో కార్యక్రమానికి ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించి 18 ఏళ్ల దాటాక వివాహం జరిపించేలా అవగాహన కల్పించాల న్నారు. తరచు ఓరియంటేషన్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలని తెలిపారు. నారాయణపేట, మక్తల్, మద్దూరులలో ఓపెన్ స్కూల్స్ నడుస్తున్నాయని తెలిపారు. సచలో 30 కేసులు నమోదు కాగా వాటిని పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా బాల వివాహాలను అరికట్టాల న్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తే పూజారిపై కేసు లు తప్పవన్నారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పరిశీలించాలన్నారు. షీ టీమ్ లు బాగానే పని చేస్తున్నాయని బాలిక మండలిపై అవగాహన చేయాలన్నారు. ప్రతి పెళ్లి మీ సేవలో రిజిస్ట్రేషన్ చేయాలని తెలిపారు. సైక్రియాటిస్టు సైకాలజీ అవగాహన కల్పించాలన్నారు. కేసులను ఫాలో అప్ చేయాలన్నారు అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ఆర్డీఓ రామచందర్, పోలీస్ అధికా రులు, డిడబ్ల్యుఓ వేణుగోపాల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, జనవరి20, ప్రభాతవార్త:** పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో మంజూరు అయి పెండింగ్‌లో లేదా ప్రోగ్రెస్‌లో ఉన్న పనులని త్వరితగతిన పూర్తి చేయాలని కల ెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో జరుగుతున్న పనులపై కలెక్టర్ సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మన ఊరు మన బడిలో భాగం గా పెండింగ్‌లో ఉన్న పనులన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరమ్మత్తులకు సంబంధించి 13 పనులు మంజూరు కాగా 11 పూర్తి అయ్యా యని అధికారులు కలెక్టర్ చెప్పగా మిగిలిన పనులని కూడా త్వరగా పూర్తి చేయాల న్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ 15వ ఆర్థిక సంఘం కింద 62 సబ్ సెంటర్లు మంజూ రు అయ్యాయని, వాటికి సంబంధించి భూసేకరణలో సమస్యలుంటే పరిష్కారం దిశగా ఎమ్మార్వోలకు ఆదేశాలను జారీ చేస్తామన్నారు. ఎంఎన్ఆర్జిఇఎస్ కింద మంజూరైన 100 గ్రామ పంచాయతీ భవనాలు, ఎస్టీఎస్డీఎఫ్ కింద మంజూరైన 21 గ్రామ పంచాయతీ భవనాలు తొందరగా పూర్తి చేయాలన్నారు. నిర్మాణ దశలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ పనుల్ని కూడా త్వరగా పూర్తి చేయాలని, ఎస్డీఎఫ్ గ్రాంటు కింద ఇంకా ప్రారంభం కాని పనులని ఇప్పుడే గ్రౌండ్ చేయవద్దని సూచించారు. సమావేశానికి ఇద్దరు ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ఇంజనీరింగ్ ఎఈలకు షోకాజ్ నోటీసులను జారి చేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈమల్లయ్య,డాక్టర్ సాయినాథ్‌రెడ్డి,డిఈలు, ఎఈలు పాల్గొన్నారు.

## రోడ్లపై భద్రత ప్రమాణాలు పాటించాలి

● గద్వాల జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**గద్వాల ప్రతినిధి, జనవరి 20 ప్రభాతవార్త:** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సీటుబెల్టు, హెల్మెట్ ధరించి వాహ నం నడిపేలా ప్రజలకు అవగాహన కల్పిం చాలని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ తెలి పారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2024 సందర్భంగా జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ మాసోత్సవాల పోస్టర్‌లను ప్రారం భించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా సురక్షితమైన ప్రయాణం చేయవచ్చని, ప్రమాదాలకు గురయ్యే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు. జిల్లాలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం జరు గుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అనేక ప్రమాదాల నుండి రక్షిస్తుందని తెలిపారు. కారు నడిపేవారు, ప్రయాణించే వారు తప్పనిసరిగా సీటుబెల్టు ధరించాలని, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడుపరాదని, మద్యం సేవించి వాహనం నడపరాదని తెలి పారు. ప్రయాణీకులను గమ్యస్థానానికి చేరవేసే ఆటోలు, జీపులు ఇతర ప్రైవేట్ రవాణా వాహనాలు పరిమితికి మించి ప్రయా ణీకులను ఎక్కించుకోరాదని తెలిపారు. వాహనదారులు రహదారులలో విధించిన వేగ పరిమితిని మించి అతివేగంగా ప్రయాణం చేయరాదని, తప్పనిసరిగా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహనాల మధ్య తగినంత దూరం పాటించాలని, కాపలా లేని రైల్వే క్రాసింగ్ వద్ద జాగ్రత్త పాటించా లని, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద జాగ్రత్త వహించాలని, వాహనాన్ని ఎడమవైపు, కుడివైపు వెళ్లేప్పుడు తప్పనసరిగా ఇండికేటర్లు ఉపయోగించాలని, అంబులెన్స్, అగ్నిమాపక వాహనాకు దారి ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి పురు షోత్తంరెడ్డి, డిఆర్‌డిఎ అధికారులుఉమాదేవి, నాగేంద్రం, డిపిఆర్ఓ చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికై ప్రత్యేక దృష్టి

● రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ్మా ● పలు శాఖలపై సమీక్షా సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ్మా

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 20 ప్రభాతవార్త:** వెనుకబడిన నాగర్‌కర్నూల్ జిల్లాలో విద్య, వైద్యంతో పాటు ఇరిగేషన్, పరిశ్రమలు, ఉపాధి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు దామో దర్ రాజనర్సింహ్మా అన్నారు. శనివారం రాష్ట్ర అబ్కారీ, సాంస్కృతిక, పర్యాటక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఐ.డి.ఓ.సి ప్రజావాణి సమావేశ హాల్‌లో ఆయా ప్రభుత్వ శాఖల పనితీరు, సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా పూర్తిగా వెనుకబడిన జిల్లా అని, విద్య, వైద్య రంగాలతో పాటు ఇరిగేషన్, పరిశ్రమలు, ఉపాధి రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సమీక్ష సందర్భంగా ఆయ శాఖల పరంగా జిల్లాలో ఉన్న సమస్యలు, వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలపై చెప్పాల్సిందిగా అధికారులకు సూచించారు. మొదటగా ప్రజాపాలన అభయ హస్తంవివరాలను అడిగి తెలుసుకున్నారు. అభయహస్తం పథకంలో 20 మండలాల్లోని 461 గ్రామ పంచాయతీ, మున్సిపాలిటిల వార్డుల నుంచి 3,41,258 ధరఖాస్తులు వచ్చాయని తెలి పారు. అన్ని ధరఖాస్తులను సజావుగా ఆన్‌లైన్‌లో చేసే ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. అనం తరం ఇరిగేషన్‌పై సమీక్షించారు. ఇరిగేషన్‌శాఖ అధికారి వివరిస్తూ మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేష న్ద్వారా 4.51లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాల్సి ఉండగా నిధుల కొరత, భూ సేకరణ సమ స్యల కారణంగా కేవలం 2.38లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందిస్తున్నట్లు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. పూర్తి స్థాయిలో సాగునీరు అందించకపోవడానికి గల కారణాలను ప్రశ్నిం చారు. పూర్తి స్థాయిలోసాగునీరు ఇవ్వడానికి రూ.387కోట్లనిధులు అవసరం ఉందని, అందులో రూ.350 కోట్ల భూసేకరణకు చెల్లించాల్సి ఉందన్నారు. తక్షణం రూ.38 కోట్ల నిధులు విడుదల చేస్తే పనులు నడుస్తాయని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో ఆట్లాడి నిధుల విడుదలకు కృషి చేస్తానన్నారు. అదే విధంగా జిల్లాలో ఉన్న అసైన్డ్, దేవా దాయ శాఖ భూములు ఎన్ని ఎకరాలు ఉన్నాయి వాటి వివరాలు ఇవ్వాలని అదనపు కలెక్టర్ రెవెన్యూను సూచిం చారు. అసైన్డ్ భూములు, ఎండోమెంట్, వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతంకాకుండా పరిరక్షించాలని, వాటికి సంబంధిం చిన పూర్తి వివరాలు, రెవెన్యూ శాఖ వద్ద ఉండాలని ఆదే శించారు. దీని కొరకు ఒక ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి గత 10 సంవత్సరాల్లో రిజిస్ట్రేషన్ అయిన అసైన్డ్ భూ ముల వివరాలు రాబట్టి నిబంధనలకు విరుద్ధంగా రిజిష్టర్ చేసిన వారికి నోటీసులు జారీ చేయాలని సూచించారు. అక్రమలేఅవుట్లు, వాటిలో అక్రమంగా ఇండ్లు నిర్మించు కున్న వారు, అనుమతులు ఇచ్చిన వారు అందరు బాధ్యు లవుతారని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందిం చాలని ముఖ్యంగా గిరిజనులు, చెంచులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎలాంటి మౌళిక సదుపా యాలు కావాలో చెప్పాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ట్రామా కేర్ సెంటర్ ఒకటి నాగర్‌కర్నూల్‌లో ఉందని, కానీ సిబ్బంది, సరైన నిధులు లేక ఉపయోగంలో లేదన్నారు. అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ స్పందిస్తూ గిరిజనులు ఎక్కువ గా ఉండే అచ్చంపేట, తరుచుగా రోడ్డు ప్రమాదాలు సైతం జరుగుతున్నందున అచ్చంపేట ప్రాంతంలో ఒక ట్రామా యూనిట్ ఏర్పాటు చేయాలని, అదే విధంగా ఏరియా ఆసుపత్రికి తగిన సిబ్బందిని, నిధులు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మంత్రి సాను కూలంగా స్పందించి సీఎంతో మాట్లాడి తగిన చర్యలు, నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. ఎక్సైజ్ శాఖపై చర్చిస్తూ జిల్లాలో బెల్ట్ షాపులను గుర్తించి పూర్తిగా తొలగి ంచేందుకు చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారిని ఆదే శించారు. బెల్ట్ షాపుల వల్ల చాలా మంది తాగుడకు బాని సలు కావడమే కాకుండా ప్రభుత్వ ఖాజానాకు గండి కొడు తున్నారన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలు విద్యార్థులకు సరఫరా అవు తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టడానికి వెంటనేకట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. సమీక్షా సమావేశంలోఎమ్మెల్సీ కూచకుళ్ల దామోద ర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, కసిరెడ్డి నారా యణరెడ్డి, జిల్లా జెడ్పీ చైర్మన్ శాంతకుమారి, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, కె.సీతారామారావు, జిల్లా అధికారులు ఉన్నారు.

## డబుల్ ఓట్లను వారి ఆమోదంతోనే బిఎల్‌ఓలు తొలగించాలి

ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



ప్రత్యేక ఓటరు నమోదును పోలింగ్ బూత్‌లలో పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**గద్వాల ప్రతినిధి, జనవరి 20 ప్రభాతవార్త :** ఓటరు జాబితాలో డబుల్ ఓట్లు ఉన్నవారి ఇంటికి బిఎల్‌ఓలు వెళ్లి ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి వారి ఆమోదంతోనే ఓటరు జాబితాలో పేర్లు తొలగించాలని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. శనివారం స్పెషల్ క్యాంపెయిన్ సందర్భంగా గద్వాల నియోజకవర్గంలో పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా బూత్ లెవల్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది చొరవ చూపాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, చేర్పులకు వీలుగా పోలింగ్ బూత్‌ల పరిధిలో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని పలు పోలింగ్ బూత్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గద్వాల నియోజక వర్గం పరిధిలో మున్సిపాలిటీలో గల 218,264,265, ఎంఎఎల్‌డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల పోలింగ్ కేంద్రాలను 244, 245, 246,247 జమ్మిచేడు ప్రభుత్వ పాఠశాలలో 298,299,300,301 పోలింగ్ కేంద్రాలను సందర్శించి ప్రత్యేక శిబిరాల నిర్వహణ తీరుతె న్నులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో బిఎల్‌ఓల వద్ద ఓటరు జాబితా, అవసరం మేర ఫారం 6,7,8 అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య ఎంత, కొత్తగా ఓటరు నమో దుకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, పేరు మార్పు చేర్పులపై మారు పలు కోరుతూ ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు. వచ్చిన దరఖా స్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా అనే వివరా లు బిఎల్‌ఓలను అడిగి తెలుసుకున్నారు. ఫారం 7 జనరేషన్ ఎలా చేస్తున్నారని, బిఎల్‌ఓ యాప్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓటరు నమోదుకు, మార్పులు, చేర్పులు తొలగింపులకు వస్తున్న దర ఖాస్తులను పరిశీలించారు. ఫొటో, డబుల్ ఎంట్రీ ఇతర పొరపాట్లు లేకుండా సరిచేయాలని తెలిపారు. ఆదివారం కూడా ప్రత్యేక శిబిరాలు అన్ని పోలింగ్ బూత్‌లలో కొనసాగుతాయని, ఓటర్లు ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు ఉన్నది, లేనిది పరిశీలించుకోవాలన్నా రు. లేనివారు వెంటనే ఫారం 6 ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడంలో అవగాహన కలిగించాలన్నారు. ప్రత్యేక శిబి రాల అనంతరం బూతుస్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు ఇంటింటా సర్వే చేపట్టి అర్హతగల ఏఒక్క ఓటరు మిగిలిపోకుండా ఓటరుగా నమో దయ్యేలా చూడాలన్నారు. ఓటరు టర్న్ అవుట్ తక్కువగా ఉన్న చోట ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఓటరు జాబితాలలోని డబుల్ ఎంట్రీలను గుర్తించి రిమార్క్‌లతో కూడిన చెక్ లిస్టు జాబితాను బిఎల్ ఓలకు ఇచ్చి ఇంటింటి సర్వే ద్వారా పరిశీలించి నివేదికను రూపొం దించి అందజేయాల్సిందిగా సూచించారు. మృతి చెందిన వారి మరణ ధృవీకరణ పత్రాన్ని కుటుంబసభ్యుల నుండి సేకరించి క్షుణ్ణం గా పరిశీ లించాలని అన్నారు. వివిధ కారణాల వల్ల ఎక్కడైనా పోలింగ్ కేంద్రాలు మారినట్లయితే ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో ఓటర్లకు తెలియజే యాలని, తద్వారా వారు పోలింగ్ సమయంలో గందరగోళా నికి గురి కాకుండా ఓటుహక్కును వినియోగించుకోగల్గుతారని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చీర్లశ్రీనివాసులు, తహసిల్దార్ వెంకటే శ్వర్లు, ఆర్ఐవెంకటేశ్వర్‌రెడ్డి, సూపర్‌వైజర్‌లు మృదుల వర్షిణి, బాబా ,మదన్‌మోహన్, బిఎల్‌ఓలు అరుణ, పద్మ, పుష్ప, శ్రీలత పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

● అక్కడికక్కడే ముగ్గురు మృతి ● మరో ముగ్గురికి తీవ్ర గాయాలు
● బాధిత కుటుంబాలను పరామర్శించిన గద్వాల ఎమ్మెల్యే , ఆయన సతీమణి జ్యోతి, జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత



ప్రమాదంలో మృతి చెందిన నరేష్, పవన్, ఆంజనేయులు(ఫైల్)

**గద్వల ప్రతినిధి, జనవరి 20 ప్రభాతవార్త:** జోగు లాంబ గద్వాల జిల్లా కేంద్రం జమ్మిచెడు పరిధి లో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని కారు బోల్తా పడిన ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నరేష్ (23), పవన్ కుమార్ (28) ఆంజనేయులు (50) ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా కారులో ఉన్న ముగ్గురు నవీన్, గోవర్ధన్, మహబూబ్‌లకు తీవ్ర గాయాలు తగిలిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే శుక్రవారం జిల్లా కేంద్రంలో ఓవైద్యుని కుమార్తెపుట్టినరోజు వేడుకల కు హాజరై తిరుగు ప్రయాణం లో గద్వాల నుండి ఎర్రవల్లి వైపు జమ్మిచెడు శివారులో పెట్రోల్ బంక్ సమీపంలో కారు రోడ్డు డివైడర్ ను ఢీకొని బోల్తా పడడంతో కారుప్రమాదానికి గురికాగాఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో నరేష్ 23 పవన్‌కుమార్ 28 ఆంజనేయులు 50 ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురు నవీన్, గోవర్ధన్, మహబూబ్ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని అంబులెన్స్‌లో చికిత్స కోసం గద్వాలలోని ఓ ప్రైవేట్ ఆసు పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన నవీన్ ను మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. వీరం తా గద్వాలలోని ఓ ఆసుపత్రిలో పని చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రమాద ఘటన సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి చనిపోయిన మృతద ేహాలను పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. మృతులలో నరేష్, పవన్‌కుమార్ వారి కుటుంబాల్లో ఒకే సంతానం కావడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విల పించారు. బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే, జడ్పీ ఛైర్‌పర్సన్ ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకుని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆయన సతీమణి బండ్ల జ్యోతి జమ్మిచెడు శివారు ప్రమాద స్థలాన్ని వారు పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలోని పోస్టుమార్టం గదిలో ఉన్న మృతదేహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబా లను పరామర్శించి ఓదార్చారు. అంతేకాక మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి తదితరులు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ప్రమాద ఘటనపై గ్రామీణఎస్సై ఆనంద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే గ్రామాలకు మహార్ధశ

● కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి, జనవరి 20 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పాలనలోనే గ్రామాలకు మహార్ధశ చేకూరుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొ న్నారు. కల్వకుర్తి మండలం బెక్కర గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని శనివారం గ్రామ సర్పంచ్ పాండు రంగారెడ్డి, ఎంపీ పోతుగంటి రాములుతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దొరల పాలన పోయి ప్రజా పాలన వచ్చిందని, రాష్ట్రంలో ప్రజల అవసరాలను తీర్చే ప్రభుత్వం కాంగ్రెస్ అని, సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంద న్నారు. దేశంలో ఎక్కడ ప్రవేశ పెట్టని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశ పెట్టి గడప గడపకు సంక్షేమ పథ కాలు అందిస్తున్నారన్నారు. బెక్కర గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఎప్పుడు సహకరిస్తానని, గతంలో కూడా ఎవరు అడగకుండానే అన్ని విధాలుగా సొంత గ్రామంగా భావించి అభివృద్ధి చేశానని, ఇక ముందు కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కను నాటారు. గ్రామ పంచాయతీ భవ నానికి విచ్చేసిన ఎమ్మెల్యే, ఎంపీలను గ్రామ సర్పంచ్‌తో పాటు పల వురు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, జెడ్పీటీసీ భరత్‌ప్రసాద్, ఎంపీపీ సామ మనో హర, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, మిర్యాల శ్రీనివా స్‌రెడ్డి, మక్బూల్, మాజీ జెడ్పీటీసీ తోడేటి అశోక్‌రెడ్డి, కాయితీ ఆశా దీప్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌గుమ్మకొండ రాములు, సర్పంచ్‌లు రాకేష్‌శర్మ, లింగారెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## దళారులను నమ్మి మోసపోకండి

● అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**అలంపూర్ జనవరి 20 ప్రభాతవార్త:** ధాన్యం విక్రయాల్లో రైతులు దళారులు నమ్మి మోసపోవద్దని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. శనివారం జోగులాంబ గద్వాల్ జిల్లా ఉండవల్లి మండలం అలంపూర్ చౌరస్తాలో వ్యవసాయ మార్కెట్ యార్డులో కలుగొట్ల పీఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందులకొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్ల డుతూ ధాన్యం విక్రయాలకు వచ్చే రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. బహిరంగ మార్కెట్ ధరకె రైతుల నుంచి కందుల కొనుగోలు చేయబడును కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మార్క్ ఫెడ్ డీఎం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నాఫెడ్ తరపున మార్కు ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ధరల స్థిరీకరణ పథకం కింద బహిరంగ మార్కెట్ ధరకే రైతుల నుంచి కందుల కొనుగోలు చేస్తుందని కాబట్టి రైతులు 12 శాతం తేమతో నాణ్యత ప్రమాణాలు ధాన్యాన్ని తీసుకు రావాలని తెలిపారు. రైతు నుంచి గిరిష్టంగా ప్రతి ఎకరాకు 5 క్వింటాల చొప్పున కొనబడుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర సాగు ధ్రువీకరణ పత్రంతో పాటు తమ బ్యాంకు పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ సక్రియా నాయక్, పీఏసీఎస్ చైర్మన్ ఉయ్యాలవాడ గజేందర్ రెడ్డి, మార్కెట్ యార్డు కార్యదర్శి ఎల్లస్వామి, నాయకులు గోపాల్ రెడ్డి, రఘురెడ్డి, కొండన్న, చంద్‌భాషా, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలకు ప్రతి ఒక్కరూ సమానమే

● జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సబిత



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సబిత

**బిజినేపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:** చట్టాలకు ప్రతి ఒక్కరు సమానమే అని చట్టాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సబిత సూచించారు. మండల కేంద్రంలోని సాం ఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సబిత మాట్లా డుతూ విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండడం ద్వారా సమా జంలో జరిగేటటువంటి అన్యాయాలను అవినీతిని అరికట్టవచ్చన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలని, ప్రతి విద్యార్థికి లక్ష్యంగా ఉండాలన్నారు. లక్ష్యాన్ని నెరవేర్చుకునేందుకు కృషి చేయాలని, లక్ష్య సాధనలో ఎన్నిసార్లు విఫలమైనా మరో అవ కాశం ఉందనే ఆశావాద దృక్పదంతో ఉండాలన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, సహనాన్ని మించిన సంపద ఈ లోకంలో లేదన్నారు. విద్యార్థులు నేరాలకు దూరంగా ఉండాలని, తప్పు చేస్తే శిక్ష తప్పదనే వాస్తవాన్ని గ్రహించాలన్నారు. భవిష్యత్తులో చట్టాలను ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు సమాచార హక్కు చట్టం ద్వారా అనేక విషయాలను తెలుసుకుని వాటి ద్వారా ప్రజలకు చట్టాలు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి అని తెలుసుకోవచ్చున్నా రు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు సుమతి, జిల్లా న్యాయవాదులు చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ మధుసూదన్‌రావు, డ్యూటీ చీఫ్ లీగల్ శ్రీరామ్‌ఆర్య, శ్యాం ప్రసాద్‌రావు, బోనాసి రామచందర్, వీరితోపాటు పాఠశాల ఉపా ధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రతి ఆలయాన్ని శుద్ధి చేసుకోవాలి

● రేపు ప్రతి ఇంట్లో ఐదు రామజ్యోతులు వెలిగించుకోవాలి
● బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ పిలుపు



కళాకారులను అభినందిస్తున్న బండారి శాంతికుమార్



లక్ష్మి చెన్నకేశవ ఆలయాన్ని శుద్ధి చేస్తున్న బండారి శాంతికుమార్

**జడ్చర్ల, జనవరి 20 ప్రభాతవార్త:** సోమవారం అయోధ్యలోని రామ మందిరంలో బాలరాముడి ప్రతిష్ట సందర్భంగా ప్రతి ఆలయాన్ని శుద్ధి చేసుకోవాలని బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ పిలుపు నిచ్చారు. జడ్చర్ల మండ లంలో ప్రసిద్ధ తీర్థస్థలం శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ మందిర్ కార్యక్రమంలో పాల్గొని ఆలయా న్ని శుద్ధి చేశారు. ఈ సందర్భంగా బండారి శాంతి కుమార్ మాట్లాడు తూ ఆలయాన్ని శుద్ధిచేసే భాగ్యం కల్పించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే పాలమూరు పార్లమెంట్ పరిధిలో ఉన్న చిన్న, పెద్ద అని తేడా లేకుండా అన్ని దేవాలయాలను శుభ్రం చేసుకుని అయోధ్యలో జరిగే ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి మన దేవాలయాలను సిద్ధంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. సోమవారం ప్రతి ఇంటిని శుద్ధి చేసుకుని ఇంట్లో 5రామజ్యోతులు వెలిగించాలని కోరారు. అదే విధంగా గంగాపురం శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి వారికి అష్టోత్తర శత సంకీర్తనా కార్యక్ర మంలో భాగంగా బండారి శాంతికుమార్ భజన కళాకారులతో మాట్లా డారు. కళాకారులను అభినందించారు. కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షులు రమేష్‌జీ, పట్టణ అధ్యక్షుడు సామల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి ఆంజనే యులు, మండల అధ్యక్షులు వెంకటేష్, మహేందర్, శేఖర్, కిట్టు, నవీన్‌చారి తదితరులు పాల్గొన్నారు.

# స్థాయి సంఘు సమావేశాల నిర్వహణ

- వ్యవసాయ బావుల విద్యుత్ కనెక్షన్లను వెంటనే ఇవ్వాలి
- జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కె. వనజ ఆంజనేయులుగౌడ్


మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ వనజ ఆంజనేయులుగౌడ్

**నారాయణపేట ప్రతినిధి,జనవరి 20 ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ కార్యాలయంలో 1వ స్థాయిసంఘం (ప్రణాళిక ఆర్థిక)7వ (నిర్మాణ పనులు) స్థాయి సంఘం సమావేశాలు జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ కె.వనజ ఆంజనేయులుగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్ శాఖకు సంబంధించిన వ్యవసాయ బావుల విద్యుత్ కనెక్షన్ల గురించి 3212 దరఖాస్తులు వస్తే 1684లకు మాత్రమే విద్యుత్ కనెక్షన్స్ ఇచ్చారు. మిగిలినవి ఎప్పుడు ఇస్తారు? ఎందుకు ఆలస్యం అవుతుందని ప్రశ్నించారు త్వరలో ఇవ్వాలని ఆదేశించారు. గిరివికాసం కింద వచ్చిన 133 మొత్తం దరఖాస్తులలో మంజూరైన మిగిలిన 64 కనెక్షన్లను వెంటనే ఇవ్వాలని ఆదేశించారు. కోస్గి జడ్పీటిసి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ కోస్గి మండలం హనుమాన్‌పల్లి గ్రామంలోని పొలాలలో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని, రైతులకు చేతికి అందే విధంగా ఉన్నాయని రైతులకు కరెంటు షాక్ కొట్టే ప్రమాదం ఉందని ఈ సమస్యను పరిష్కరించాలని విద్యుత్‌శాఖ వారిని కోరారు. మిషన్ భగీరథ గ్రిడ్‌కు సంబంధించి కృష్ణ మండలంలోని ఐనాపూర్, సుంకర,లింగపల్లి, కుసుమూర్తి, గురజాల, తంగిడి మంగనూరు మండలం కొల్పూర్, మందిపల్లి, గాజులదొడ్డి గ్రామాలలో నీటి సమస్యను వెంటనే తీర్చడానికి సంబంధించిన ట్యాంకులను పూర్తి చేయాలని కొత్తగా అదనపు మోటార్లను ఈ నెలాఖరు లోపల బిగించి అన్ని గ్రామాలకు నీటి సరఫరా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే రానున్న వేసవికాలం దృష్ట్యా జూరాల, కోయిల్‌సాగర్‌లో నీటి నిల్వలను నారాయణపేట జిల్లాకు సరిపడ ఉండే విధంగా చూసుకోవాలనిసంబంధిత అధికారులను ఆదేశించారు.పంచాయతీరాజ్ భవనాలు వెంటనే పూర్తి చేయాలని, రోడ్లు, భవనాల శాఖకు సంబంధించి పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాలలోని పంచాయతీ రోడ్డు, లింక్ రోడ్లు దెబ్బతిన్నాయని వాటిని సరిచేయాలని తెలిపారు. సమావేశంలో కోస్గి జడ్పీటిసి ప్రకాష్‌రెడ్డి, జిల్లా పరితష్ సిఈఓశైలజ, డిప్యూటి సీఈఓ జ్యోతి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. 6వ స్థాయి సంఘం (సాంఘిక సంక్షేమం) సమావేశను దామరగిద్ద జడ్పీటిసి లావణ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో బిసి సంక్షేమంపై, గిరిజన సంక్షేమంపై, షెడ్యూల్ కులాల మైనార్టీ సమస్యలు సంక్షేమంపై చర్చించారు.

## వార్డులు పరిశుభ్రం కోసం సిబ్బందికి ప్రజలు సహకరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్**


వార్డులలో పర్యటిస్తున్న అదనపు కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి,జనవరి 20 ప్రభాతవార్త:** నారాయణపేట మున్సిపాలిటీ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ప్రోగ్రాం మున్సిపాలిటీ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3 వార్డులలో అదనపు కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వార్డులలో చెత్త వేయరాదని గృహ యజమానులకు సూచించారు. మురికినీరు తొలగించుట, చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. తడి,పొడిఎత్త వేరు వేరుగా సేకరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిబ్బంది పాల్గొన్నారు.

## 15 క్వింటళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత



**నారాయణపేట ప్రతినిధి,జనవరి 20 ప్రభాతవార్త:** మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓనర్ భాస్కర్‌రెడ్డికి చెందిన పిడిఎస్ రైస్‌ను, డ్రైవర్ మహబూబ్ టాటా ఏసి ఆటోలో అక్రమగా తరలి స్తుంటే టాస్క్‌ఫోర్స్ పోలీసులు పక్క సమాచారంతో దాడులు నిర్వహించి మరికల్ శివారులో 15 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టు కుని పోలీస్ స్టేషన్‌లో ఉపయోగించడం జరిగింది. ఈ సందర్భంగా మరికల్ ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ అక్రమంగా పిడిఎస్ రైస్ తరలిస్తున్న ఓనర్ భాస్కర్‌రెడ్డిపై డ్రైవర్ మహబూబ్‌పై డిటి పంచనామా అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

## పాఠశాల యాజమాన్య కమిటి (ఎస్ఎంసి) ఎన్నికలను సజావుగా నిర్వహించాలి


పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి

**మక్తల్ రూరల్,జనవరి 20 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల వానాయి కుంట ప్రాథమిక పాఠశాల గుర్ల పల్లిలను మక్తల్ మండల విద్యాధికారి ఎం. వెంకటయ్య పాఠ శాలల పర్యవేక్షణలో భాగంగా సందర్శించారు. ఆయా పాఠశాలలో చేపడుతున్న కార్యక్రమాలైన జాలి ఫోనిక్స్, ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు నిర్వహణ గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని, తగు సూచనలు చేశారు. పిల్లలకు నాణ్యమైన విద్యనందించాలని, మధ్యాహ్న భోజనాన్ని రుచి గా సుచిగా పిల్లలకు అందించాలని ఆదేశించారు. పాఠశాల యాజమాన్య కమిటి ఎన్నికల షెడ్యూల్ వచ్చినందున షెడ్యూల్ ప్రకారం తగు ఏర్పాట్లను చేసుకుని ఎన్నికలను సజావుగా నిర్వహించాలని సూచించారు. మండల విద్యాధికారితో పాటు సిఆర్పీ సునిత, రిటైర్డ్ ఉపాధ్యాయులు శంకర్, వనయ్‌కుంట పాఠశాల ప్రధానో పాధ్యాయులు నరసింహులు, గుర్లపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. రాంగోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యా కమిటీ ఏర్పాటు పై ఆరా..


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**గోపాల పేట,జనవరి20,ప్రభాతవార్త:** గోపాల పేట మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం జిల్లా ఆర్టిఐ ఛైర్మన్ కొంకి రమేష్ కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.పాఠశాలలో విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేదా పాఠశాల ప్రధానోపాధ్యయులు రమాకాంత్ ను అడిగి తెలుసుకున్నారు..అదేవిధంగా మన ఊరు మనబడి పథకంలో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాలలో అద నపు గదుల నిర్మాణం ఎలా ఉందని పరిశీలించారు.విద్యార్థుల మధ్యాహ్న భోజనం నాణ్యవం తమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఘంటపాలకు వెళ్లి మధ్యాహ్న భోజనం వండిన కూరగాయలను పరిశీలించారు.ఉపాధ్యాయులతో మాట్లాడుతూ తాము ఇదే పాఠశాలలో చదువుకున్నామని ఈ పాఠశాల కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి కావాల్సిన సౌక ర్యాలను అందజేస్తామని తెలిపారు.అదేవిధంగా ఈ పాఠశాల గ్రౌండు అక్రమకు గురవుతుందని దీన్ని కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి కాంపౌండ్ వాల్ నిర్మాణం ఏర్పాటుకు కృషి చేస్తామ న్నారు.ఈ కార్యాక్రమంలో జిల్లా ఆర్టిఐ ఛైర్మన్ కొంకి రమేష్,గ్రామ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యా క్షుడు నాగ శేష యాదవ్ మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య యూత్ అధ్యక్షుడు బాల పేరు నాయకులు వెంకటయ్య,యాదగిరి మెకానికి శంకర్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గట్టుదినేష్‌కి ఘన నివాళులతో విడ్కోలు

**వనపర్తి టౌన్,జనవరి 20,ప్రభాతవార్త:** గట్టు.దినేష్ ఉన్నత చదువుల కోసం యునైటెడ్ స్టేట్స్ వెళ్ళి మరణించిన గట్టు.దినేష్ పార్థివదేహం శనివారం ఉదయం స్వగృహానికి చేరుకున్నది.దినేష్ తల్లిదండ్రులు గట్టు.లావణ్య వెంకన్న రోదనలు హృదయవిదారకంగా వుండి చూపరులను కంటతడి పెట్టించాయి.పట్టణములో అన్ని రాజకీయ పార్టీలు,ఆత్మీయులు,స్నేహితులు పట్టణ ప్రముఖులు అంతిమ యాత్రలో పాల్గొని ఘనంగా వీడ్కోలు పలికారు.నివాళులు అర్పించిన వారిలో జెడ్.పి.మున్సిపల్ ఛైర్మన్లు లోక్ నాథ్ రెడ్డి,గట్టు యాదవ్,వైస్ ఛైర్మన్ వాకిటి.శ్రీదర్,పి.రమేష్ గౌడ్,నందిమల్ల.అశోక్,కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ,పుట్టపాక.మహేష్,నాయకులు గులాం ఖాదర్ ఖాన్,ప్రేమ్ నాథ్ రెడ్డి,ఉంగ్లం.తిరుమల,అవుల.రమేష్,సయ్యద్.జెమీల్ బీచుపల్లి,స్టార్.రహీమ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల.సతీష్,చీర్ల.చందర్,కౌన్సిలర్స్ బ్రహ్మం,సత్యం సాగర్‌బి.జె.పినాయకులు నారాయణ,శ్రీశైలం,ఖలీల్,మందులతో పాటు ముత్తు కృష్ణ, నాగేష్, అనిల్,గొనూరు.యాదగిరి తదితరులు ఉన్నారు.సంతాపం వ్యక్తం చేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి,మాజీ ఎం.పి.రావుల,గట్టు.దినేష్ మృతి పట్ల నిరంజన్ రెడ్డి,రావుల.చంద్రశేఖర్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబసభ్యులకు భగవంతుడు మనోనిబ్బరాన్ని ఇవ్వాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# మన్యంకొండ బ్రహ్మోత్సవాలకు ముహూర్తం ఖరారు

- ఫిబ్రవరి 19 నుండి 26 వరకు ఉత్సవాలు
- ఫిబ్రవరి 24న స్వామి వారి రథోత్సవం
- మార్చి 23న అలిలేలుమంగతాయారు ఉత్సవాలు ప్రారంభం
- మార్చి 25న అమ్మవారి కళ్యాణమహోత్సవం


మన్యంకొండలో ఉత్సవాల తేదీలను ఖరారు చేస్తున్న ఛైర్మెన్,అర్చకులు

**దేవరకద్ర,జనవరి 20 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు శనివారం ముహూర్తం ఖరారు చేశారు.దేవస్థానంలో అర్చకులతో కలసి ఉత్సవాల తేదీలను దేవస్థానం ఛైర్మెన్ అళహరి మదుసూధన్‌కుమార్ ఖరారు చేశారు.వచ్చే ఫిబ్రవరి 19 నుండి 26 వరకు ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఉత్సవాలలోని ప్రధానఘట్టమైన స్వామి వారి రథోత్సవాన్ని ఫిబ్రవరి 24న నిర్వహించనున్నారు.ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజు రాత్రి దేవస్థానంలో ఓ సేవ చొప్పున నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 19న తిరుచ్చిసేవతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు.అలాగే 20న హంసవాహనసేవ,21న గజ వాహనసేవ,22న సూర్యప్రభవాహనసేవ,23న హనుమ వాహనసేవ,24న గరుడవాహనసేవ,అర్ధరాత్రి రథోత్సవం,25న అశ్వవాహనసేవ,ద్వితీయ ప్రభోత్సవం,26న స్వామి వారి దర్బారు వాహనసేవ,మార్చి 2న శేషవాహనసేవ,8న మహాశివరాత్రి పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

**మార్చి 23న అలిలేలుమంగతాయారు ఉత్సవాలు ప్రారంభం..** దేవస్థానం దిగువకొండ వద్ద కొలువుదీరిన శ్రీ అలిలేలుమంగతాయారు అమ్మవారి ఉత్సవాలను మార్చి 23 నుండి 27వరకు నిర్వహించాలని నిర్ణయించారు.ఉత్సవాలలోని ప్రధాన ఘట్టమైన అమ్మవారి తిరుకళ్యాణమహోత్సవాన్ని మార్చి 25న మధ్యాహ్నం 12లకు నిర్వహించనున్నారు.ఉత్సవాల మొదటి రోజు అమ్మవారి సన్నిధిలో అంకురార్పణం పూజా కార్యక్రమంతో అమ్మవారి ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు.అలాగే 24న ధ్వజారోహణం,దేవతాఆహ్వానం,26న అశ్వవాహనసేవ,27న పూర్ణాహుతి,వసంతోత్సవం పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.ఉత్సవాల తేదీల ఖరారు కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్‌తో పాటు అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మాయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది శ్రీకాంత్,సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన అలంపూర్ ఎమ్మెల్యే


పెద్దదిన్నెలో స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

**ఇటిక్యాల జనవరి20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దదిన్నె గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా నివారణ స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహిస్తుండగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అలాగే ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ ప్రధాన అర్చకులు గ్రామ పెద్దలు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి ఆలయ చరిత్ర వివరించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించారు.అంతేకాక స్వామి వారి నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త జయ సింహా, సర్పంచు గోవర్ధన్‌రెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ రామ్‌దేవ్‌రెడ్డి, స్థానిక గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు వెంకటేశ్వర్‌రెడ్డి పంచాయితీ కార్యదర్శి శివన్న, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్యుమెంట్ రైటర్లకు వెంటనే లైసెన్స్ జారి చేయాలి

### దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు జాహంగీర్


మంత్రి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం సభ్యులు

**వనపర్తి ప్రతినిధి,జనవరి 20,ప్రభాతవార్త :** సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ వృత్తిని నమ్ముకుని జీవనోపాధిని పొందుతున్న డాక్యుమెంట్ రైటర్లకు వెంటనే లైసెన్స్‌లను జారి చేయాలని దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు జాహంగీర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంఘం సభ్యులతో కలిసి ఆయన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రెవిన్యూ చట్టం చర్చలో భాగంగా శాసనసభలో డాక్యుమెంట్ రైటర్లకు లైసెన్స్ జారి చేస్తామని ప్రకటించి విస్మరించడంతో అందరు రోడ్డున పడ్డారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డాక్యుమెంట్ రైటర్లను ఆదుకోవాలని ఆయన కోరారు. ధరణిలో డాక్యుమెంట్ రైటర్లను భాగస్వాములు చేస్తూ రెవిన్యూ చట్టంలో మార్పులు తీసుకురావాలని తద్వారా ప్రభుత్వానికి రాబడి రెవిన్యూ పెరుగుతుందని, డాక్యుమెంట్ రైటర్లకు లైసెన్స్‌లు జారి చేయడం వల్ల ప్రభుత్వానికి మేలు జరుగుతుందని ఆయన వివరించారు. అంతకుముందు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ వినతిపత్ర కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివనాగేశ్వరరావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటయ్య, రాష్ట్ర నాయకులు రవిందర్‌రెడ్డి, మురళీ కృష్ణమాచారి, వెంకటేశ్వర్లు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామానుజన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు గణిత టెస్టు


విద్యార్థులకు గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

**వీపనగండ్ల,జనవరి 20,ప్రభాతవార్త:** గణిత మేధావి రామానుజన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు గణితం పైన టెస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన జయంతిని పుస్కరించుకొని ఎస్సీ.ఈ.ఆర్టీ.ఎస్‌సీఈఆర్ టీ ఆదేశాల మేరకు శనివారం రోజున వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.ఈ యొక్క టాలెంట్ టస్ట్ పరీక్ష లో తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం 8 ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ యొక్క టాలెంట్ టెస్ట్‌లో మండల నోడల్ ఆఫీసర్ (ఎంఎన్ఓ) శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ యొక్క పోటీ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులు విద్యార్థులలో ఉన్నటువంటి సృజనాత్మకత నైపుణ్యాలను వెలికి తీయుట కొరకు దోహద పడతాయని అన్నారు.ఈ టాలెంట్ టెస్ట్ పోటీ పరీక్షల్లో విజేతలుగా తెలుగు మీడియంలో ప్రథమ విజేతగా టి.మల్లీశ్వరి,కెజీబివి వీపనగండ్ల ద్వితీయ స్థానంలో కే.భరణి జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ వీపనగండ్ల, తృతీయ స్థానంలో బి.మౌనిక కేజీబీవి వీపనగండ్ల అలాగే ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ విజేతగా బి.చరణ్ తేజ జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ వీపనగండ్ల ద్వితీయ స్థానంలో ఈ.వినోద్ కుమార్ జెడ్పిహెచ్ఎస్ కల్వరాల తృతీయ స్థానంలో బి.శివ జెడ్పిటిసీ బాయ్స్ వీపనగండ్ల ఈ యొక్క పోటీ పరీక్షల్లో విజేతలు నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయిలో ఈ నోల 22వ తేదీన ఉంటుంది.ఇట్టి కార్యక్ర మంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు కృష్ణయ్య,శేఖర్ నాయుడు.మహేష్,కేశవులు,గోపాల్,రాజు,జ్యోతి మరియు సి.అర్పి, వెంకటేష్ పాల్గొన్నారు.

## రేపు సెలవు ప్రకటించాలని తహసీల్దార్‌కు వినతి


తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న తపస్ నాయకులు

**ఉప్పునుంతల,జనవరి20 ప్రభాతవార్త:** అయోధ్య రాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా రేపు సోమవారం సెలవు దినంగా ప్రకటించాలని శనివారం స్థానిక తహసిల్దార్ సబితరాణికి తపస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. సుమారు 500ల సంవత్సరాల నుంచి భారత ప్రజలు ఎదురుచూస్తున్న అయోధ్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్ట కార్యక్రమం ఉన్నందున సోమవారం ప్రతి ఇంటిలో పండగ వాతావరణంలో సంబరాలు ఉంటాయని, ఈ శుభ సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నాగర కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తహసిల్దార్ తబితారాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ తపస్ ఆధ్వర్యంలో ఇచ్చిన వినతిపత్రాన్ని ఉన్నతాధికారులకు అందజేస్తానని,తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తపస్ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్‌ముదరాజ్, రాష్ట్ర సభ్యులు కొంగర శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి జగదీశ్వర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు, రాజేష్, నాయకులు మల్లారెడ్డి, సురెందర్‌గౌడ్, అనురాధ, కల్పన, శ్రీలత, అనిత తదితరులు పాల్గొన్నారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటుహక్కు



**ఉప్పునుంతల,జనవరి 20 ప్రభాతవార్త :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు అర్హులని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకోసం దరఖాస్తు చేసుకోవాలని ఉప తహసిల్దార్ సరస్వతి సూచించారు. మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె శనివారం మండలంలోని కంసాన్‌పల్లి గ్రామంలో జరిగిన ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆమె సందర్శించారు. ఓటరు లిస్టులో కొత్త ఓటరు నమోదు కార్యక్రమంతో పాటు మార్పులు, చేర్పులు, పోలింగ్ స్టేషన్ల వారిగా అభ్యంతరాలు ఉన్నవారు మార్పులు చేసుకోవడానికి మంచి అవకాశం అని సూచించారు. ఓటరు లిస్టులో పేరు ఉండి చనిపోయిన వారు ఉంటే తొలగించడం జరుగుతుందని, ఓటరు లిస్టులో డబుల్ పేర్లు ఉన్న వారిని తొలగించే కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆమె తెలి పారు. ఉప తహసిల్దార్ సరస్వతితో పాటు కంసానిపల్లి గ్రామ సర్పంచ్, సీనియర్ న్యాయవాది కర్నె లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు కట్ట శేఖర్‌రెడ్డి, సుల్తాన్, గ్రామస్తులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఆదివాసీ జిల్లా కో ఆర్డినేటర్‌గా రాంచందర్‌నాయక్ ఎంపిక



**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి20 ప్రభాతవార్త :** రాంచందర్ నాయక్ ఆదివాసీ కాంగ్రెస్‌కు జిల్లా కో ఆర్డినేటర్‌గా ఎంపిక కావడంపై మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జె.రాంచందర్ నాయక్‌ను ఘనంగా సన్మానించి మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ కో ఆర్డినేటర్‌గా ఎంపిక కావడంపై సంతోషంగా ఉందన్నారు. రాంచందర్ నాయక్‌ను కో ఆర్డినేటర్‌గా ఎంపిక చేసిన ఆదివాసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఛైర్మన్ బెల్లయ్యనాయక్‌కు ధన్యవాదాలు తెలిపారు. కష్టపడ్డవారికి భవిష్యత్తు తప్పకుండా బాగుంటుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఎస్టీ ఛైర్మన్ లింగంనాయక్, కిషన్‌నాయక్, కృష్ణయ్య యాదవ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యాయపరమైన చర్యలు తప్పవు


కంపచెట్లను తొలగిస్తున్న దృశ్యం

**అలంపూర్ జనవరి 20 ప్రభాతవార్త:** జోగులాంబ ఆలయమునకు చెందిన భూములు గత 10 సంవత్సరాలుగా కౌలు బకాయిలు ఉన్న కౌలుదారులు బకాయి ఉన్న మొత్తం త్వరగా చెల్లించాలని లేక పోతే న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని ఆలయ ఈవో పురేందర్ కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీజోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ భూములను ఛైర్మన్ చిన్ని కృష్ణయ్యతో కలిసి పరిశీలించారు. భూముల్లో కంపచెట్లు, పిచ్చి మొక్కలు తొలగిస్తే సాగుకు అనుకూలంగా ఉంటుందని తద్వారా సాగుభూమి పెరిగి కౌలు ద్వారా ఆలయ ఆదాయ వనరులు పెరిగే అవకాశముందని తెలిపారు. భూముల్లో పెరిగిన కంపచెట్లు, పిచ్చి మొక్కలను జేసిబి సాయంతో తొలగిస్తామని తెలిపారు.

## 23న దేవరకద్రలో నియోజకవర్గ కాంగ్రెస్ అత్మీయసమ్మేళనం

**దేవరకద్ర,జనవరి 20 ప్రభాతవార్త:** దేవరకద్రలో ఈ నెల 23న దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల,కార్యకర్తల అత్మీయసమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వమిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు శనివారం తెలిపారు.స్థానిక శ్రీనివాస గార్డెన్‌లో ఆ రోజు ఉదయం 10లకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జి.మధుసూధన్‌రెడ్డితో పాటు ఏఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీ చంద్‌రెడ్డి హాజరవుతున్నారు.అలాగే మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు.కావున ఈ సమావేశానికి పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంద సంఘాల నాయకులు,యూత్,మైనార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పార్టీ నాయకులు కోరారు.

## రైతు బీమా చెక్కు అందజేత



**ఇటిక్యాల జనవరి 20. ప్రభాతవార్త:** మండల పరిధిలోని చాగాపురం గ్రామానికి చెందిన నాగమ్మ అనే మహిళ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా 5 లక్షల రైతు బీమా చెక్కును ఆ కుటుంబానికి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు రైతు వేదికలో అందజేశారు. అనంతరం స్థానిక గ్రామ నాయకులు ఎమ్మెల్యే విజయుడును శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నాగం గౌడ్, ఎంపిటిసి రాముడు, మాజీ సర్పంచు గోవర్ధన్ రెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ రామ్‌దేవ్ రెడ్డి, వ్యవసాయ అధికారి ఆయుబ్, గ్రామ నాయకుడు వెంకటన్న, పంచాయితీ కార్యదర్శి గంగాదర్, గ్రామ వ్యవసాయ అధికారి భరత సింహా, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## మినీ జాబ్‌మేళ రద్దు

**వనపర్తి టౌన్,జనవరి 20,ప్రభాతవార్త:** జిల్లాలోని నిరుద్యోగులకు తెలియజేయడం ఏమనగా జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం, వనపర్తి వారి ఆధ్వర్యంలో గా, తేది : 22.01.2024 రోజున అయోధ్యలో విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుంది.కావున మినీ జాబుమేళ రద్దు చేయనైనది కావున తేది : 27.01.2024 ఉదయం 10:30 గంటల నుండి ఉద్యోగ మేళ నిర్వహించ బడును అర్హత ఆసక్తి గల ఉన్న నిరుద్యోగ అభ్యర్థులు 18 నుండి 37 సంవత్సరాలు లోపు వయసు గల వారు తను సర్టిఫికెట్స్ మరియు ఆధార్ కార్డు బయో డేటా ఫారంతో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వనపర్తి వారి ఆదౌర్యంలో జిల్లా వనపర్తి నంతు నిర్వహించే ఉద్యోగ మేళ కు హాజరు కాగలరు.ఎన్నిక అయిన అభ్యర్థులకు వివిధ పోస్టుల వారిగా నెలకు రూ.15000/ నుండి 30,000/ వరకు జీతం ఇవ్వబడును.ఇతర వివరములకు ఎంప్లాయిమెంట్ కార్యాలయ సిబ్బందిని ఈ క్రింది ఫోన్ నెంబర్‌లను సంప్రదించగలరు.9948568830,9550205227.

## మంచినీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్యే


బోర్ డ్రిలింగ్ దగ్గర సంతోషం వ్యక్తం చేస్తున్న కాలనీ వాసులు

**వనపర్తి టౌన్,జనవరి 20,ప్రభాతవార్త:** 26వ వార్డులో కో ఆప్షన్ సభ్యురాలు ఎస్‌కె ఖైరున్ షఫీ మంచినీటి సమస్యను ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికితీసుకెళ్లగా వెంటనే బోరు బండిని పంపించారు.ఎన్టీఆర్ కాలనీ మైసమ్మ గుడి దగ్గర ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సౌజన్యంతో మంచినీటి బోరుబావి వేయించడం జరిగింది.26 వార్డు ఎన్టీఆర్ కాలనీవాసులు 40 సంవత్సరాల చిరకాల మంచినీటి సమస్య తీర్చినటువంటి వ్యక్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డికి ప్రత్యేకంగా కాలనీవాసులదరూ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలొనగన్న కాలనీ వాసులు,రాములు యాదవ్ పండ్ల బండి హనుమంతు కే భాస్కరాచారి మధుసూదన్ గౌడ్ ఆంజనేయులు వెంకటేష్ చారి రమేష్ మన్నెం తదితరులు పాల్గొన్నారు.

## మటన్,చికెన్,మద్యం షాపుల బంద్ కోసం కలెక్టర్‌కి వినతి

**వనపర్తి టౌన్,జనవరి 20,ప్రభాతవార్త:** అయోధ్యలో శ్రీరామ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా జరిగే ఉత్సవాల సందర్భంగా తేది : 22/1/2024 న వనపర్తి జిల్లా వ్యాప్తంగా మద్యం,మాంసాహారం (మటన్,చికెన్,చేపల) విక్రయాల నిలుపుదల దుకాణాలు బంద్ చేయుటకై ఉత్తర్వులు జారీ చేయుటకై తమరికి విజ్ఞప్తి.భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో,ఆరాధ్య దైవము,ఆదిపురుషుడు శ్రీరాముని అత్యంత భక్తిశ్రద్దలతో ప్రపంచమంతా ఆరాధిస్తున్నాము. అయోధ్యలో తేది : 22/1/2024 న నూతన ఆలయ నిర్మాణం మరియు శ్రీరాముడు (బాల రాముడి విగ్రహ) ప్రాణప్రతిష్ట) జరుగుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచ నలుమూలలా వున్న హిందూ ఆలయాలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.మరియు మన దేశవ్యాప్తంగా,సోమవారం రోజున మద్యం,మాంస విక్రయాలు (మటన్,చికెన్,చేపట) విక్రయాలను బంద్ చేయుటకు నిర్ణయించడమైనది.మరియు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు కూడా సెలవు ప్రకటించడమైనది.ఇందులో భాగంగా వనపర్తి జిల్లాలో కూడా సోమవారం రోజున మద్యం,మాంస విక్రయాలు (మటన్,చికెన్,చేపట) విక్రయాలను బంద్ చేయుటకు తగు ఉత్తర్వులు ఇచ్చి శ్రీరామ ఉత్సవాలకు సహకరించగలరని కోరుకుంటున్నాము.

## జనన ధృవీకరణ పత్రం (బర్త్ సర్టిఫికేట్ ) పొందడి ఇలా..

**ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరికి జనన ధృవీకరణ పత్రం పొందడం తప్పనిసరి. చిన్నారులు పెద్దయ్యాక ఉన్నత చదువులు, స్కాలర్ షిప్‌లు పొందేందుకు, విదేశాలకు వెళ్లాలన్న ఇలా ప్రతి పనికి తప్పనిసరిగా జనన ధృవీకరణ పత్రం అవసరంగా మారింది.**

**వనపర్తి ప్రతినిధి,జనవరి 20, ప్రభాతవార్త:** జనన ధృవీకరణ పత్రం (బర్త్ సర్టిఫికేట్) ప్రస్తుతం పట్టణాల పరిధిలో మున్సిపాలిటి, మండలాల గ్రామాల పరిధిలో అయితే ఆయా మండల తాసిల్దార్ కార్యాలయంలో ఇవ్వడం జరుగుతుంది. పాప,బాబు ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మిస్తే ఆసుపత్రి సూపరిడెంట్ ధృవీకరణ పత్రాన్ని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో జన్మించినట్లయితే ఆసుపత్రి నిర్వాహకులు సంతకంతో కూడిన రశీదును ఇస్తారు. ఆ రశీదు సంబంధిత మున్సిపాలిటి, తాసిల్దార్ కార్యాలయాల్లో ఇవ్వాలి. దగ్గరలో ఉన్న మీ సేవా కేంద్రాల్లో జనన ధృవీకరణ పత్రం (బర్త్ సర్టిఫికేట్ ) ఫారాలను తీసుకునే వెసలుబాటు ఉంది. ఈ సర్టిఫికేట్ ఫారం, దరఖాస్తు కోసం మీ సేవా కేంద్రాల వద్ద అందుకు తగ్గ ఛార్జీలను తీసుకుని ఆన్‌లైన్ చేయడం జరుగుతుంది. మీ సేవాలో దరఖాస్తు సమర్పించిన తరువాత రోజు నుండి ఏడు రోజుల తరువాత సరిఫ్టికేట్ వస్తుంది.

**సంవత్సరం లోపు వారైతే :** పుట్టిన పాప లేదా బాబు సంవత్సరం లోపు వారైతే దరఖాస్తు భర్తీ చేయడంతో పాటు తల్లిదండ్రులు ఇద్దరు తమ పాప, బాబు పేరును ధృవీకరిస్తూ డిక్లరేషన్ ఇవ్వాలి. ఎందుకంటే చాలా మంది సంవత్సరం వరకు తమ పిల్లలకు ముద్దు పేరుతో పిలుస్తుంటారు. సంవత్సరం దాటాకే పేరును పెడుతుంటారు.

**సంవత్సరం దాటిన తరువాత:** పాప, బాబు వయస్సు సంవత్సరం దాటితే తల్లిదండ్రులు తమ సంతానం ఎంత మంది ఉన్నారో వారి పేర్లను ధృవీకరిస్తూ డిక్లరేషన్ ఇవ్వాలి, దరఖాస్తు చేసేటప్పుడు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఇతర ఏదైని చిరునామా ధృవీకరణ పత్రాలు ఉంటే జమ చేయాలి. పాఠశాలలకు వెళ్లే చిన్నారులైతే సంబంధిత పాఠశాల బోనోఫైడ్‌ను జత చేయాలి. పైన తెలిపిన పత్రాలు ఏమి లేనివారు రూ 10 నాన్ జ్యుడిషియల్ స్టాంఫ్ పేపర్‌పై నోటర్ ద్వారా అఫిడవిట్‌ను సమర్పించాలి. ఈ అఫిడవిట్‌ను సంబంధితవిఆర్ఓ,తాసిల్దార్,ఆర్డీవోలుపరిశీలించిన తరువాత తీసుకుంటారు.

**సర్టిఫికేట్‌లో తప్పుల సవరణలు :** జనన ధృవీకరణ పత్రం (బర్త్ సర్టిఫికేట్ ) పొరపాట్ల సవరణ కోసం దగ్గరలోని మీ సేవా కేంద్రాలను వెళ్లి దరఖాస్తు చేసుకోవాలి. అప్పటికే జనన ధృవీకరణ పత్రం (బర్త్ సర్టిఫికేట్ ) పొంది ఉంటే దానికి తిరిగి దరఖాస్తుకు జత చేయాలి. ఇద్దరు గెజిట్ అధికారులు అటెస్టేషన్‌తో పాటు తల్లిదండ్రులు ఇది సరైనదేనని డిక్లరేషన్ ఇవ్వాలి. దానితో పాటన రూ10 నాన్ జ్యుడిషియల్ స్టాంఫ్ పేపర్‌పై నోటర్ ద్వారా అఫిడవిట్‌ను సమర్పించాలి. విద్యార్హత సర్టిఫికేట్ , ఏదైనా గుర్తింపు కార్డు ఇతర రిజిస్టర్ డాక్యుమెంట్లను జత చేయాలి. డెలివరి అయిన ఆసుపత్రి నుండి పొరపాటు సవరణకు ఇస్తూ లేఖ తీసుకోవాలి.

**రికార్డులు లేనివారు:** జననానికి సంబంధించిన రికార్డులు లేని వారు నాన్ అవైలబులిటి సర్టిఫికేట్ కోసం మొదట మీ సేవా కేంద్రానికి వెళ్లి సంబంధిత ఫారం ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఏదైనా చిరునామా ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలి. పాఠశాల బోనోఫైడ్ సర్టిఫికేట్ ఉంటే జత చేయాలి. 10వ తరగతి చదివిన వారు తమ మార్కుల మెమోను జత చేయాలి. ఏమి లేనివారు రూ 10 నాన్ జ్యుడిషియల్ స్టాంఫ్ పేపర్‌పై నోటర్ ద్వారా అఫిడవిట్‌ను సమర్పించాలి.

**జనన ధృవీకరణ పత్రం (బర్త్ సర్టిఫికేట్ ) కోసం మున్సిపాలిటి కార్యాలయంలో సంప్రదించాలి : విక్రమ సింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్, వనపర్తి**



మున్సిపాలిటి పరిధిలో పుట్టిన వెంటనే మున్సిపాలిటిలో రికార్డు చేసుకుని జనన ధృవీకరణ పత్రం (బర్త్ సర్టిఫికేట్ )ను పొందాలి. ప్రస్తుతం కాలంలో ప్రతి ఒక్కరికి జనన ధృవీకరణ పత్రం (బర్త్ సర్టిఫికేట్) విధిగా అవసరం. జనన ధృవీకరణ పత్రం (బర్త్ సర్టిఫికేట్) పత్రాల్లో ఏదైనా సందేహాలు, సలహాలు, సూచలను కావాల్సిన వారికి మున్సిపాలిటిలో అధికారి ఉంటారు అతనితో పూర్తి సమాచారాన్ని తీసుకోవచ్చు.

## మంత్రిని సన్మానించిన డాక్టర్ మోపతయ్య



మంత్రి దామోదర రాజనర్సింహ్మను సన్మానిస్తున్న డాక్టర్ మోపతయ్య

**అచ్చంపేట, జనవరి 20 ప్రభాతవార్త:** అచ్చంపేట పట్టణంలోని పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనల నిమిత్తం వచ్చిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మను, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలను కాంగ్రెస్ నేత డాక్టర్ మోపతయ్య సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ ప్రాంతంలోని ప్రజలు అన్ని రకాలుగా వెనుకబడిన వారని, ప్రత్యేక సదుపాయాలు కల్పించి ఈ ప్రాంత అభివృద్ధికి దోహద పడాలని ఆయన మంత్రిని కోరారు.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేత



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 20 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో వివేకానంద 162వ జయంతి సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందించారు. సేవా బృందం అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, స్వామి వివేకానంద జీవిత చరిత్ర ప్రతి ఒక్కరు చదువుకొని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ బాలునాయక్ సేవా బృందం యువకులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మనీష్‌గౌడ్, సభ్యులు సతీష్, చింటూ, హర్షిత్, ఉపాధ్యాయులు చెన్నకేశవులు, నర్సిరెడ్డి, శ్రీనివాసాచారి తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**కల్వకుర్తి, జనవరి 20 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటి పరిధిలోని తిలక్‌నగర్ కాలనీకి చెందిన వరికుప్పల యాదయ్య అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కౌన్సిలర్ సూర్య ప్రకాష్‌రావు, నూనె శ్రీనివాస్‌యాదవ్‌లు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతుడి కుటుంబానికి ఎడ్మ మెమోరియల్ ట్రస్ట్ తరుపున రూ.5వేల ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## జర్నలిస్టు తిరుపతయ్య త్వరగా కోలుకోవాలి

**రూ. లక్ష ఆర్థికసాయం అందజేసిన బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్**

**మహబూబ్‌నగర్,జనవరి 20 ప్రభాతవార్త:** సీనియర్ జర్నలిస్టు తిరుపతయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ శనివారం తిరుపతయ్యకు ఆన్‌లైన్ ద్వారా లక్ష రూపాయలు పంపించారు. తిరుపతయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు.

## నల్లమల్ల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం

**-కాంగ్రెస్ ప్రజాపాలనలో విద్యా, వైద్యానికి పెద్దపీట**
**-పారామెడికల్ స్టాఫ్,వైద్య సిబ్బందిని ఏర్పాటు చేస్తాం**
**-వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ్మ**
**-రూ.143 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన**

**అచ్చంపేట, జనవరి 20 ప్రభాతవార్త:** నల్లమల్ల ప్రాంతంలో జీవిస్తున్న ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి ప్రభుత్వాసుపత్రిలోనే ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు లేకుండా ప్రసావాలు జరిగే విధంగా ఏర్పాటు చేస్తామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ అన్నారు. శనివారం అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి పట్టణంలోని 100 పడకల ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 100 పడకల ఆసుపత్రిని నిర్మించి వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడంతో ఈ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించలేక గత బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రజలకు వైద్య సదుపాయాన్ని అందించలేని అసమర్థత ప్రభుత్వమని ఆయన విమర్శించారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పారామెడికల్ సిబ్బంది, వైద్య పరికరాలను అందించి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన పేర్కొన్నారు.



మంత్రికి స్వాగతం పలుకుతున్న పలువురు నేతలు



ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి

కాంగ్రెస్ ప్రజా పాలనలో తారతమ్యాలు లేకుండా ప్రతి పౌరుడికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి మౌళిక వసతులను తీసుకొని రావాలని కోరారు. అచ్చంపేట పట్టణంలో నర్సింగ్ కళాశాల, పారామెడికల్ స్టాఫ్, పీహెచ్‌సీలను కమ్యూనిటీ హెల్త్ సెంటర్లుగా మార్చాలని కోరారు. మంత్రి స్పందించి త్వరలోనే ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. మున్సిపాలిటి పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీలో రూ.143లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించి ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలకు వైద్య సేవలు అందిస్తామని ఆయన సూచించారు. అనంతరం రంగాపూర్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ నిరంజన్‌షావలీ దర్గాను సందర్శించి ప్రత్యేక ఫాతిహా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా నాణ్యమైన వైద్యాన్ని అందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని ఆయన సూచించారు. 100 పడకల ఆసుపత్రిలో 10 ఐసీయూ బెడ్లు, సిబ్బందిని నియమించేందుకు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## తాగునీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలి

### వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి,జనవరి 20, ప్రభాతవార్త :** గ్రామాల్లో ప్రతి ఇంటికి అవసరమైన మేరకు మిషన్ భగీరథ తాగునీటిని సరఫరా చేసే విధంగా చర్యలను తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం సాయంత్రం ఐడిఓసి ప్రజావాణి హాల్‌లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి మిషన్ భగీరథ,ఉపాధి హామి పనులపై మండల అభివృద్ధి అధికారులు, మిషన్ భగీరథ ఎఈలతో సమీక్షను నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పర్యటించి మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఎక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించి వాటిని పరిష్కరించడానికి చర్యలను తీసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటికి అవసరమైన తాగునీటిని సరఫరా చేసి సమస్య లేకుండా చూసుకోవాలని మిషన్ భగీరథ ఎఈలను ఆదేశించారు. నూతన గ్రామపంచాయతీ భవనాలకు స్థలంగుర్తించి నివేదిక ఇవ్వాలని, 2024 ,25 కు హరితహారం ప్రణాళిక సిద్దం చేయాలని, నర్సరీల ఏర్పాటుకు నాణ్యమైన మట్టిని సేకరించడం, నాణ్యమైన విత్తనాలు వేసి స్థానికంగా మంచి మొక్కలు పెంచేందుకు చర్యలను తీసుకోవాలని ఎంపిడివోలను ఆదేశించారు. లేబర్‌దినాలు పెంచే విధంగాచర్యలు తీసుకోవాలనిఅన్ని మండలాల్లో గ్రంథాలయాలు నెలకొల్పేందుకు చర్యలను తీసుకోవాలని, గ్రామ పంచాయతీల నుండి లైబ్రరీ సేస్ వసూలు చేసే విధంగా చర్యలను తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డిఆర్‌డివో ప్రాజెక్టు డైరెక్టర్లు నర్సింహులు, మిషన్ భగీరథ ఎస్ఈహెచ్ జగన్మోహన్ రావు, ఎంపిడి వోలు, మిషన్ భగీరథ ఎఈలు పాల్గొన్నారు.

## శనీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**బిజినేపల్లి,జనవరి 20 ప్రభాతవార్త:** నంది వడ్డెమాన్ గ్రామంలో శ్రీ సార్థా సప్తజేష్ట మాత సమేత శనేశ్వర స్వామికి శనివారం ప్రత్యేకంగా తిల అభిషే కాలు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ భక్తుల జన్మరీత్యా, గోచారరిత్యా గ్రహదోషాలు తొలగుటకు, శని గ్రహ శాంతికొరకు శనేశ్వర స్వామిని నువ్వుల నూనె, జిల్లెడుపూలు, జమ్మి ఆకులతో పూజించారని అన్నారు. పరమ శివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం మహా గణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తెల్లవారుజామున నుండి స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు, అష్టోత్తర , అర్చనలు, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ గోపాలరావు, గ్రామ సర్పంచ్ వంగ సుదర్శన్‌గౌడ్, ఆలయ కమిటి సభ్యులు వీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమామహేశ్వర్, జయంత్, సాయి, సిబ్బంది గోపాల్‌రెడ్డి, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల స్థాయి పదవ తరగతి గణిత టాలెంట్ టెస్టు



గణిత టాలెంట్ టెస్టు రాస్తున్న విద్యార్థులు

**అడ్డాకుల,జనవరి 20 ప్రభాతవార్త :** అడ్డాకుల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి గణిత టాలెంట్ టెస్టు శనివారం నిర్వహించడం జరిగింది. మండలంలోని వివిధ పాఠశాలల నుండి తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థి, విద్యార్థినిలు పాల్గొన్నారు. తెలుగు మీడియంలో ఎం.రాణి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్మనూరు విద్యార్థి తెలుగు మీడియంలో ప్రథమ స్థానంలో నిలువగా, డి. వర్షిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొన్నకల్ విద్యార్థి రెండవ స్థానంలో నిలిచారు. ఆర్.సౌమ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడ్డాకుల విద్యార్థి మూడవ స్థానంలో నిలిచింది. ఇంగ్లీష్ మీడియంలో జి. భాను ప్రసాద్, విద్యార్థి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడ్డాకుల మండలం విద్యార్థి మొదటి స్థానంలో నిలువగా డి. మౌనిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడ్డాకుల విద్యార్థి రెండు స్థానంలో నిలిచింది. అమ్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడ్డాకుల విద్యార్థి మూడవ స్థానంలో నిలిచారు. మొదటి, రెండవ, మూడవ స్థానాలలో విజయం సాధించి జిల్లా పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు బృందం విద్యార్థులను అభినందించారు.

## మహేశ్వరుడి సన్నిధిలో ఎంపీ రాములు ప్రత్యేక పూజలు



**అచ్చంపేట, జనవరి 20 ప్రభాతవార్త:** అచ్చంపేట ప్రాంతంలో ప్రసిద్దిగాంచిన ఉమ మహేశ్వర క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూలమాలలతో సన్మానించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా దేవాదాయ శాఖ ఈఓ శ్రీనివాస్‌రావు, ఆలయ చైర్మన్ కందుకూరి సుధాకర్‌లు బాధ్యతతో నిర్వహించడం సంతోషకరమని ఎంపీ రాములు పేర్కొన్నారు. నల్లమల్ల ప్రాంతంలో ప్రసిద్దిగాంచిన ఉమ మహేశ్వర క్షేత్రాన్ని దర్శించుకుంటే సకల సౌభాగ్యాలు కలుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ క్షేత్రాన్ని దర్శించడానికి ఉమ్మడి జిల్లాలోని ప్రజలు ఆసక్తిగా బ్రహ్మోత్సవాలకు హాజరై తమ మొక్కులను తీర్చుకుంటారని, శ్రీశైలం వెళ్లే భక్తులు ఉమ మహేశ్వరుడిని దర్శించుకొని వెళ్తారని ఆయన పేర్కొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టిని కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

**వెల్దండ, జనవరి 20 ప్రభాతవార్త:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చం అందించారు. అదే విధంగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావును కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మోతిలాల్‌నాయక్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. గ్రామీణ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలను ప్రభుత్వ పథకాల్లో భాగస్వాములు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన వారికి నామినేషన్ పదవులు దక్కేలా చూడాలన్నారు. కలిసిన వారిలో యువజన రాష్ట్ర కార్యదర్శి తక్కళ్లపల్లి శేఖర్, సేవాదల్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, హామీద్, గోపాల్ నాయక్, వెంకటయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, చందునాయక్, జగన్‌తో పాటు తదితరులు ఉన్నారు.



ఉప ముఖ్యమంత్రిని సన్మానిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని సన్మానించిన మండల కాంగ్రెస్ శ్రేణులు



మంత్రిని సన్మానిస్తున్న డీఎంహెచ్ఓ సుధాకర్‌లాల్

**వెల్దండ, జనవరి 20 ప్రభాతవార్త:** జిల్లా ముఖద్వారమైన వెల్దండ మండల కేంద్రంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మను డీఎంహెచ్ఓ సుధాకర్‌లాల్‌తో పాటు వైద్యసిబ్బంది, మండల కాంగ్రెస్ నాయకులు మంత్రిని శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చం అందించారు. మండల కేంద్రంతో నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనానికి అదనంగా రూ.50లక్షల నిధులు మంజూరు చేయాలని కోరుతూ సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ ఆధ్వర్యంలో మంత్రికి వినతి పత్రం అందించారు. మంత్రిని సన్మానించిన వారిలో డిప్యూటీ డీఎంహెచ్ఓ భీమానాయక్, వైద్యులు స్వరూప, పల్లె వైద్యులు, సూపర్‌వైజర్లు, ఆశా వర్కర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వత్‌రెడ్డి, నారాయణ, సమీర్ అహ్మెద్‌షేక్, రాములు, భరత్‌గౌడ్, శివరాజు, రమేష్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

**బిజినేపల్లి,జనవరి 20 ప్రభాతవార్త :** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష శనివారం నాడు 26 కేంద్రాలలో విజయవంతంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ పి.భాస్కర్‌కుమార్ తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖాధికారులు ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా పరీక్ష నిర్వహణను పర్యవేక్షించగా, వివిధ జిల్లా ఎస్పీలు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా వైద్యారోగ్య ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద ప్రధాన చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 77.67 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. ఉమ్మడి జిల్లా వారిగా 6602 విద్యార్థులు ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు చేసుకోగా 5128 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 1474 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు గైర్హాజరయ్యారు.

## సమయపాలన పాటించాలి



**అలంపూరు జనవరి 20 ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు, విద్యార్థులు సమయపాలన పాటించాలిని ఎంఈఓ శివప్రసాద్ అన్నారు. శనివారం ఉండవల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మాక తనిఖీ చేశారు. ఉదయం ప్రార్ధన సమయానికే పాఠశాలకు చేరుకున్నారు. తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల్లో చదవడం, రాయడం వంటి పలు భాషా నైపుణ్యాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థి ఇంగ్లీషు సబ్జెక్టు ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని తెలిపారు.

## బాధితుని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్



**భూత్పూర్,జనవరి20,ప్రభాతవార్త:** విద్యుదాఘాతానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భూత్పూర్ మున్సిపాలిటి పదోవార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు గడ్డం యాదయ్య కుమారుడు మల్లి ఖార్జున్‌ను శనివారం మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వర్గాలనుచైర్మన్ కోరారు. చైర్మన్ బస్వరాజ్‌గౌడ్ వెంట బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సత్తూర్ సురేష్‌గౌడ్,మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ గడ్డం ప్రేమ్ కుమార్‌తో పాటు నాయకులు గడ్డం శ్రీనివాసులు,గడ్డం భీమస్వాయి,వి మునుస్వామి,గడ్డం నర్సింహులు,గడ్డం స్వామి,గడ్డం మునయ్య ఉన్నారు.

## గుండెపోటుతో మహిళ మృతి

### మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**గోపాలపేట రేవల్లి,జనవరి 20,ప్రభాతవార్త:** రేవల్లి మండలంలోని బండరావి పాకుల గ్రామంలో శనివారం గుండెపోటుతో మహిళ మృతి చెందింది. విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి,మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. బండరావిపాకుల గ్రామాన్ని సందర్శించిన రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ సర్పంచ్ సత్య శిలారెడ్డి,మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు మృతురాలి కుటుంబాన్ని సందర్శించి వారికి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పంపించిన ఐదువేల రూపాయలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బండరావిపాకుల మాజీ సర్పంచ్ బాలస్వామి మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి నాయకులు మిద్దెస్వామి,రాజు, గోవర్ధన్ రెడ్డి,బాలస్వామిరాజు వెంకటయ్యవార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల పాఠశాలలో ధరఖాస్తుల ఆహ్వానం

**కల్వకుర్తి, జనవరి 20 ప్రభాతవార్త:** మైనార్టీ గురుకుల పాఠశాల, సీఈఓ కళాశాలలో 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యాభ్యాసం కోసం జనవరి 18 నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు ధరఖాస్తు చేసుకోవచ్చునని పాఠశాల ప్రిన్సిపాల్ అర్షియాఖాతున్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఒక్కో గ్రూపులో 40 సీట్లు ఉన్నాయని, ఇందులో 30 సీట్లు మైనార్టీ బాలికల విద్యార్థులకు, 10 సీట్లు నాన్ మైనార్టీ ఎస్సీ, ఎస్టీ, ఎస్టీ, ఓసీ విద్యార్థులకు అవకాశం ఉందని, కావున ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని వారు తెలిపారు. ఎంపిక ప్రక్రియ 10వ తరగతి ఫలితాలు వెలువడిన వెంటనే మార్కుల ఆధారంగా ఎంపిక చేపడుతామని ప్రిన్సిపాల్ తెలిపారు. మరిన్నివివరాలకోసం7207998974 నెంబరును సంప్రదించాలన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన



**అలంపూర్ జనవరి20 ప్రభాతవార్త:** బాల్యవివాహాలు జరిపిన ప్రోత్సాహించిన చట్టరీత్యా నేరమని బాల్య వివాహాల పట్ల విద్యార్థులకు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని, ఎస్సై రాము తెలిపారు. ఈ సందర్భంగా తమ సిబ్బందితో కలిసి మండల కేంద్రంలోని శనివారం కేజీబివి పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు, బాలకార్మికులు, అలాగే ట్రాఫిక్ రూల్స్ వంటి వాటి గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులకు అవగాహన లోపం వలన అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు.ప్రతి ఒక్కరు అనేక సమస్యలుతలెత్తే అవకాశంఉందన్నారు. ప్రతి ఒక్కరు చదువుతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు.

## లక్ష్మణ్‌నాయక్ మృతికి చైర్మన్ సంతాపం



**భూత్పూర్,జనవరి20,ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు నల్లగుట్టతండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త లక్ష్మణ్ నాయక్ శనివారం మృతి చెందగా విషయం తెల్సుకున్న మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ తండాకు వెళ్లి లక్ష్మణ్‌నాయక్ మృత దేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి తన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బాలకోటితో పాటు పార్టీ నాయకులు సత్తూర్ సురేష్‌గౌడ్,గడ్డం ప్రేమ్‌కుమార్,రాము నాయక్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్‌నాయక్,లక్ష్మణ్ నాయక్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో చెలరేగిపోతున్న దొంగలు

**వెల్దండ, జనవరి 20 (ప్రభాతవార్త):** వెల్దండ మండలం గుండా కొనసాగుతున్న జాయతీ రహదారికి సమీపంలోని గ్రామాలే టార్గేట్‌గా చేసి దొంగలు తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. గత నెల రోజుల వ్యవధిలో దాదాపు 40 ఇండ్లను దొంగలు యధేచ్ఛగా లూటీ చేస్తున్న పోలీస్ యంత్రాంగం మాత్రం దొంగతనాలకు సంబంధించిన కేసులో ఎలాంటి పూర్వపారాలు సాధించక పోవడం శోచనీయంగా మారింది. శుక్రవారం రాత్రి వెల్దండ మండలం పల్గుతాండలో 6 ఇండ్లకు తాళాలను



క్లూస్ టీంతో వివరాలను సేకరిస్తున్న దృశ్యం

పగులగొట్టి చోరీలకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నేనావత్ కంసాలి 3 తులాల బంగారు పుస్తెల తాడు, చిన్న గుండ్లు, నేనావత్ హేమ్లు రూ.30వేల నగదు, రామావత్ రాజు రూ.10వేల నగదు, ఇస్లావత్ పాండు, నేనావత్ చందు, మూడావత్ వినోద్ ఇండ్లలో తాళాలు ధ్వంసం చేసి ఇంట్లో ఏమి లేకపోవడంతో వెను తిరిగారు. చుట్టు ప్రక్కల వారు గమనించి బాధితులకు, పోలీసులకు సమాచారమివ్వడంతో సంఘటన స్థలాన్ని కల్వకుర్తి డీఎస్పీ పారస్థారధి, సీఐ సోమనర్సయ్య, ఎస్ఐ శ్రీనివాస్‌లు పరిశీలించారు. జిల్లా నుంచి క్లూస్ టీంను రప్పించి వేలిముద్రలను సేకరించారు. మండలంలో ప్రధానంగా జాతీయ రహదారికి సమీపంలోని గ్రామాలను టార్గేట్ చేసి దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. చోరీకి చోరీ చేసే సమయానికి వారం నుంచి 10 రోజుల సమయాన్ని తీసుకొని తెలివిగా దొంగలు తమ పనిని కానిస్తున్నారని మండల వాసులు పేర్కొంటున్నారు. పోలీసులు మాత్రం తమ నిఘా వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వల్లే మండలంలో దొంగలు తమ పనిని సులువుగా చేస్తున్నారన్నారు. మండలంలో దొంగల భీభత్సం పెరిగిపోవడంతో ఎప్పుడు ఏ గ్రామంలో దొంగలుపడుతారోనని మండల వాసులు భయాందోళనకు గురవుతున్నారు. జాతీయ రహదారికి సమీపంలో పెద్దాపూర్, చౌదర్‌పల్లి, రాఘాయిపల్లి, వెల్దండ, కంటోనిపల్లి, గుండాల గ్రామాలు ఉన్నాయని, దొంగలు తమ తర్వాతి టార్గేట్ ఈ గ్రామాలను చేయవచ్చునని, ఆయా గ్రామాల ప్రజలతో పాటు యువకులు కూడా అప్రమత్తంగా వ్యవహరించి పోలీసులకు సహకరించి దొంగతనాలను నివారించాలన్నారు.

## నూతన మీసేవ కేంద్రాల నిర్వహణ ధరఖాస్తులకు ఈ నెల 23 తుది గడువు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి20 (ప్రభాతవార్త):** నాగర్‌కర్నూల్ జిల్లాలోని కోడేరు, వంగూరు, తాడూర్ మండలాల్లోని తీగలపల్లి, మైలారం, కొండారెడ్డి పల్లి, తాడూర్ కేంద్రాల్లో మీసేవ నిర్వహనకు, అర్హులైన అభ్యర్థులు ఈ నెల 23 వరకు ధరఖాస్తులు చేసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ కే.సీతా రామారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేయనున్న మీ సేవ నిర్వహణకు ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 18 నుంచి 35 సంవత్సరాల లోబడి, స్థానికులై ఉండాలని, డిగ్రీ అర్హతతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఖచ్చితంగా ఉండాలని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ ఈ గవర్నెన్స్ సెక్రటరి పేరిట రూ.500డీడీని జతపరిచి ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 23న సాయంత్రం 5గంటల లోపు ధరఖాస్తు ఫారాలను ఆయా మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో అందించాలన్నారు. ఇట్టి అవకాశాన్ని యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఓటరు నమోదు ప్రత్యేక క్యాంపును పరిశీలించిన అదనపు కలెక్టర్

**ఇటిక్యాల జనవరి20, (ప్రభాతవార్త):** మండల పరిధిలోని శనివారం కొనసాగిన ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమాన్ని పెద్దదిన్నె గ్రామంలో ని పోలింగ్ కేంద్రాలు 5,6 బూతులను జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు పరిశీలించారు. అదే విధంగా శనివారం పెద్దదిన్నే గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ చీర్లశ్రీనివాసులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్‌కు ఆలయ అర్చకులు గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి ఆలయ చరిత్రను వివరించారు. అలాగే ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శనివారం మొదటి రోజు తహసిల్దార్ బి.నరేందర్ ఉదండాపురం గ్రామంలోని పోలింగ్ బూత్ నెంబర్ 1,2 లను శివనంపల్లి గ్రామంలోని పోలింగ్ బూత్ కేంద్రం 30 ని పరిశీలించి బిఎల్ఓ లతో ఓటరు నమోదు కొత్తవి, తొలగింపు , చేర్పుల మార్పులపై ఎన్ని దరఖాస్తులు వచ్చాయని వారిని అడిగి తెలుసుకున్నారు. మండలంలో మొదటి రోజు అర్హులైన వారి నుండి కొత్తగా ఓటరు నమోదు కోసం 80 దరఖాస్తులు అలాగే తొలగింపులు 27 చేర్పులు మార్పులకు, 35 దరఖాస్తులు వచ్చినట్లు తాహసిల్దార్ నరేందర్ తెలిపారు. అదే విధంగా ఎర్రవల్లి మండల ఇంచార్జి తహసీల్దార్ కొండపేట యాక్తాపురం, ఎర్రవల్లిలోని పోలింగ్ బూతులను పరిశీలించి కొత్త ఓటరు నమోదు చేర్పులు మార్పులు, తొలగింపులపై ఎన్ని దరఖాస్తులు వచ్చాయని బిఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్ఐలు భీమ్ సేన్ రావు, సుదర్శన్ రెడ్డి, నరేశ్ తదితరులు పర్యవేక్షించారు.

## ప్లాస్టిక్ నిషేధం ఎక్కడ?

- విచ్చల విడిగా ప్లాస్టిక్ వినియోగం
- అడపాదడపా దాడులతో సరిపెడుతున్న అధికారులు

ప్రతి వ్యక్తి ఉదయం లేచింది మొదలు రాత్రి వరకు ప్లాస్టిక్‌తోనే జీవితం ముడిపడి ఉన్నది. ప్లాస్టిక్ కవర్ల వినియోగం , క్రయ విక్రయాలను రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన నిత్యం ప్లాస్టిక్ కవర్లు దర్శనమిస్తూ ఉన్నాయి. అధికారులు చొరవ తీసుకుంటే తప్ప ప్లాస్టిక్ నియంత్రణకు అడ్డుకట్ట పడేది కష్టతరంగా మారింది.



**వనపర్తి ప్రతినిధి, జనవరి 20, (ప్రభాతవార్త):** ప్లాస్టిక్ వినియోగం రోజు రోజుకు పెరుగుతూనే ఉంది. ప్రభుత్వాలు ఎన్ని నిబంధనలు తీసుకువచ్చినా ప్లాస్టిక్ కవర్ల వినియోగం మాత్రం తగ్గిన దాఖలాలు కనిపించడం లేదు. ప్రమాణాలకు లోబడి తయారు చేసిన ప్లాస్టిక్‌ను మాత్రమే వాడాలన్న ఆదేశాలను ఉన్నప్పటికి అధికారులు పట్టించుకోకపోవడం అడపాదడపా నిర్వహిస్తున్న దాడులతో ప్లాస్టిక్ కవర్ల నిషేధం పూర్తిగా అదుపులోకి రావడం లేదు. వ్యాపారులు మాత్రం సరుకుల క్రయ విక్రయాలు అన్ని ప్లాస్టిక్ కవర్లలోనే కొనసాగిస్తున్నారు.

**నిషేదంపై ప్రత్యేక కార్యాచరణ:** ప్లాస్టిక్ వినియోగానికి చెక్ పెట్టేందుకు దశలవారిగా నిషేదించేందుకు చర్యలను తీసుకోవాలని గతంలో ప్రభుత్వాలు అధికారులను ఆదేశించింది. పట్టణాలు, గ్రామాల్లో 50 మైక్రాన్ల కన్నా తక్కువ పరిణామం ఉన్న ప్లాస్టిక్ కవర్లను అమ్మరాదని, ఆ తరువాత 75 మైక్రాన్ల నుండి 125 మైక్రాన్ల కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్‌ను వినియోగించరాదని ప్రభుత్వం నిబంధనలను తీసుకువచ్చింది. దశల వారిగా ప్లాస్టిక్‌ను నిషేధించేందుకు ప్రభుత్వం నిత్యం మైక్రాన్ల సైజ్‌ను పెంచుతూ పోతున్నప్పటికి ప్లాస్టిక్ నిషేధం అనేది కాగితాల్లో కనిపిస్తున్నది తప్పా ఆచరణకు నోచుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో మాత్రం యథావిధిగా వినియోగిస్తున్నారని ఇందుకు అధికారుల తీరే కారణమని పలువురు ఆరోపిస్తున్నారు.

**ప్లాస్టిక్ నివారణ దిశగా కృషి**
**విక్రమ సింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్, వనపర్తి**



ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై ఇప్పటికే పలుమార్లు వ్యాపారస్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. గతంలో శానిటేషన్ ఇన్స్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో పలు మార్లు దుకాణాల్లో తనిఖీలను నిర్వహించి జరిమానను సైతం విధించారు. ప్రజలు ప్లాస్టిక్ నిషేధానికి పూర్తిగా సహకరించాలి.

## విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలి

- వైద్య, మెడికల్ కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 20 (ప్రభాతవార్త):** వైద్య కళాశాలకు సంబంధించి వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా సకాలంలో మౌళిక వసతులు సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ్మా అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లాలోని వైద్య కళాశాల, మెడికల్ కళాశాలలను రాష్ట్ర అబ్కారీ, సాంస్కృతిక, పర్యాటక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు, జిల్లాలోని శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌తో కలిసి మంత్రి అకస్మికంగా సందర్శించారు. వైద్య కళాశాల నిర్మాణంలో ఉన్న భవనాన్ని పరిశీలించారు. ఎప్పటి వరకు భవనం పూర్తవుతుందని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కళాశాలలో ఉన్న మౌళిక వసతులు, వచ్చే విద్యా సంవత్సరానికి అవసరమైన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగా ఏర్పడిన నాగర్‌కర్నూల్ వైద్య కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరంలో మరి కొంత మంది వైద్య విద్యార్థులు కొత్తగా చేరనున్నారని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా సకాలంలో అవసరమైన మేరకు తరగతి గదులు, వసతి గృహం, ఇతర మౌళిక వసతులు ఏర్పాటయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, కళాశాల



మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజ నర్సింహ్మా

ప్రిన్సిపాల్‌తో సమన్వయంతో చేసుకొని టీఎస్ఎం.ఐ.డి.సి ఇంజనీరింగ్ అధికారులు సమన్వయం చేసుకుంటూ కళాశాలకు అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు పూర్తి చేయాలన్నారు. మెడికల్ కళాశాల విద్యార్థులతో ముచ్చటించారు. అంతకు ముందు జిల్లా ఆసుపత్రిని సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న మౌళిక సదుపాయాలు, వైద్య సదుపాయం, భోజనం,పారిశుధ్యం వాటిని పరిశీలించారు. ఆసుపత్రిలో అన్ని సాంకేతిక మిషనరీలు ఉన్నాయని కానీ, ఐసీయూలో సాంకేతిక నైపుణ్యం కలిగిన సిబ్బంది కొరత వల్ల పూర్తి స్థాయి వైద్యం అందించడం లేదని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన మంత్రి త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ శాంతకుమారి, వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, ప్రిన్సిపాల్ రమాదేవి, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## అయోధ్యలో రామ మందిర నిర్మాణం అఖండ భారత్ కల సాకారంకు ముందడుగు..

- మాజీ ఎంపిపి అన్మగల్ల నర్సింలు

**రాజాపూర్,జనవరి 20 (ప్రభాతవార్త):** అఖండ భారత్ కల సాకారం అయ్యేందుకు అయోధ్య రామ మందిరం ఒక ముందడుగు అని మాజీ ఎంపిపి అన్మగళ్ల నర్సింలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభాతవార్త జర్నలిస్టుతో ఆయన మాట్లాడుతూ అయోధ్యలో రాముడి ప్రాణ ప్రతిష్ట నేపథ్యంలో రామ మందిర నిర్మాణం అఖండ భారత్ ముందడుగుగా ఉండాలని భగవంతుని కోరిక 30, 31 ఏళ్ల పోరాటం తర్వాత ఆలయ నిర్మాణం జరుగుతుంది. ఇది దేశ ప్రజలందరి అదృష్టం. అంతకు ముందు 500 ఏళ్లపాటు ఎన్నో తరాలుగా ఆలయం కోసం పోరాటం జరిగాయని గతంలో ఇక్కడ ఉన్న రామ మందిరాన్ని విక్రమాదిత్య నిర్మించారు. ఇది శత్రువుల కంటిలో సులువుగా మారింది. దేశంలో పరిస్థితులు బాగాలేని సమయంలో నిరంకుశులు ఆలయాన్ని కూల్చేశారు. పందొమ్మిది వందల తొంబై మే నెల పదవ తేదీన మొదటిసారిగా అయోధ్యకు కరసేవకులు వెళ్లారు. అప్పటి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ నేతృత్వంలో కర సేవకులను అయోధ్యకు రాకుండా ఎన్నో ఆటంకాలు కలిగించి కరసేవకులను జైలులో ఉంచారు. అయినా సరే తప్పించుకుని అప్పట్లో అయోధ్యకు వెళ్లిన కరసేవకులను చంపివేశారు. పందొమ్మిది వందల తొంబై రెండు డిసెంబర్ ఆరున మళ్లీ భారతదేశంలోని హిందువులు కరసేవ చేయాలని బాబ్రీ మసీదును కూలగొట్టాలని దృఢ సంకల్పతో కరసేవకు వెళ్లాము. అందులో నేను కూడా వెళ్లాను అప్పుడు నా వయస్సు 17 సంవత్సరాలు ఇంటర్ పూర్తిచేశాను. కరసేవకు వెళితే చంపేస్తారని తెలిసిన కూడా కరసేవకు వెళ్లాను. అప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన మంత్రిగా పివి నరసింహారావు, అలాగే ఉత్తరప్రదేశ్‌లో బిజెపి ప్రభుత్వ ముఖ్యమంత్రిగా కళ్యాణ్‌సింగ్ ఈ ఇద్దరి మహానుభావుల వల్ల పందొమ్మిది వందల తొంబై రెండులో వెళ్లిన కరసేవకులకు ఎలాంటి హాని తలపెట్టకుండా కరసేవకు అనుమతి ఇచ్చారు. ఆ రోజు డిసెంబర్ ఐదు రాత్రి ఎనిమిది గంటల సమయంలో అంతకు ముందే ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్



మాజీ ఎంపిపి అన్మగల్ల నర్సింలు



వనపర్తి వెంకటయ్య

పెద్దలు సూచించిన అంశాలను మదిలో పెట్టుకుని తెల్లవారే సరికి బాబ్రీ మసీదును కూలగొట్టాము. అందులో నాపాత్ర ఉన్నందుకు ఎంతగానో గర్వపడుతున్నాను. ఇంకా మా గ్రామం రాజాపూర్ నుండి పోస్టు వెంకట య్య, రామచంద్రయ్య టీచర్‌కూడా ఉన్నారు. బాబ్రీ మసీదు అయితే కూలగొట్టాం...అయోధ్యపై ఎన్నో హెలికాప్టర్లు చక్కర్లు కొడుతున్నాయి. బాంబులు వేస్తారేమోనని ఊహాగానాలు అయినా సరే అదరకుండా బెదరకుండా పట్టు వదలని పెద్దలు మిమ్మల్ని రక్షించి తిరిగి క్షేమంగా ఇంటికి పంపించారు కానీ ఒకటి మాత్రం నిజం మేము డిసెం బరు ఒకటినే అయోధ్యకు వెళ్లాము. అక్కడి పరిస్థితులను గమనిస్తే నా రామయ్య ఇక్కడే జన్మించారని అనడానికి అనేక ఉదాహరణలు మా కళ్లకు కనిపించాయి. బాబ్రీ మసీదులోహనుమంతుడి ఆనవాళ్లు కనిపించాయి. ఆ రోజే అనుకున్నా ఎప్పటికైనా రామమందిరం నిర్మించి తీరుతారని అది జరిగి తీరుతుందని అందులో పాత్ర ఉన్నందుకు మన గ్రామస్తుల పాత్ర ఉన్నందుకు మనమందరంఅదృష్టవంతులని ఆయనఅన్నారు. ప్రతి ఇంట్లో ఈ జనవరి 22నబాలరాముడి ప్రతిష్టను పురస్కరించుకుని ఐదు జ్యోతులు వెలిగిద్దాం ఆ బాలరాముడి కృపకు పాత్రులవుదామని ఆయన ప్రజలను కోరారు.

## ఓటర్ నమోదును విజయవంతం చేయాలి



గోపాలపేట మండల కేంద్రంలో బిఎల్ఓలతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**గోపాలపేట, జనవరి 20,(ప్రభాతవార్త):** విద్యార్థులు శ్రద్ధగా చదివి టెన్త్ ఫలితాల్లో మొదటి ర్యాంకు సాధించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం గోపాల పేట, రేవల్లి మండలాల్లో రెండు రోజులుగా జరుగుతున్న ఓటర్ నమోదు ప్రత్యేక క్యాంపియన్ జిల్లా కలెక్టర్ సందర్శించారు. సందర్భంగా బిఎల్ఓ, రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. నేడు రేపు జరిగే ఓటర్ నమోదు ప్రత్యేక క్యాంపియన్ విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని తెలిపారు. శనివారం ఎంత మంది ఓటర్ నమోదు చేసుకున్నారని బిఎల్ఓలను అడిగి తెలుసుకునానరు. 18 సంవత్సరాల నిండిన ప్రతి యువతి, యువతలు ఓటర్ నమోదు తప్పకుండా చేసుకోవాలని తెలిపారు. తాడిపర్తి గ్రామంలో 250, 251,252 కేంద్రాలను అదేవిధంగా గోపాలపేటలో, 262,267 రేవల్లి మండలంలోని 277,278 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట తాసిల్దార్ శ్రీనివాసులు రేవల్లి మండల తాసిల్దార్ శ్రీనివాసులు. బిఎల్ఓ తదితరులు ఉన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు లక్ష డిమాండ్?

**మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం వెల్కిచర్లలో వెలుగులోకి..**

**మహబూబ్‌నగర్, జనవరి 20 (ప్రభాతవార్త):** ఓవర్‌లోడ్ వల్ల ట్రాన్స్‌ఫార్మర్ మళ్ళీ మళ్ళీ కాలిపోతుందని కొత్త ట్రాన్స్‌ఫార్మర్ బిగించాలని కోరడంతో రూపాయలు లక్ష డిమాండ్ చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భూత్పూర్ మండలంలోని వెల్కిచర్ల రైతులను ఏఈ, కాంట్రాక్టర్ డబ్బులు డిమాండ్ చేయడంతో ఇప్పటికే కొంత ముట్ట చెప్పినట్లు బాధితుడు వాపోయాడు. నూతన ట్రాన్స్‌ఫార్మర్‌కు లక్ష రూపాయలు చెల్లిస్తే ప్రైవేట్‌గా కొత్త డిమాండ్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అందజేస్తామని అసిస్టెంట్ ఇంజనీర్ సూచించడంతో చేసేది లేక రైతు వెల్కిచర్లకు చెందిన మల్లయ్య రూ. 70 వేలకు ఒప్పందం కుదిరించున్నట్లు తెలిపారు. అనంతరం రైతు మల్లయ్య దగ్గర మొదటి విడతగా కొంత నగదు తీసుకుని ఓవర్‌లోడ్‌పై విద్యుత్ శాఖ నుండి కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు బిగించారు. విద్యుత్ శాఖ పేరుపై డిడిలు చెల్లించిన డబ్బులు డిమాండ్ చేయడం ఏంటని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఏఈ అవినీతిపై విచారణ జరిపించాలని మండల కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు.

## 10 అడుగుల కుబుసం గుర్తింపు

**దేశంలో అతిపెద్ద కుబుసంగా నమోదు**

**వెల్లడించిన డి.బిఆర్ఆర్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సదాశివయ్య**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 20 (ప్రభాతవార్త):** నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం గొరిట గ్రామంలో అతిపెద్ద నాగుపాము కుబుసాన్ని కనుగొన్నట్లు జడ్చర్ల డా.ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో వృక్షశాస్త్ర సహాయాచార్యులు డా.బి. సదాశివయ్య తెలిపారు. భారత దేశంలో ఇప్పటివరకు సుమారు 7.2 అడుగుల పొడవు మాత్రమే నమోదు అయినదని తెలిపారు. గొరిట గ్రామంలో ఉపేంద్ర వరి పొలంలో దొరికిన ఈ కుబుసం పొడవు 10.06 అడుగులు ఉందని డా.సదాశివయ్య తెలిపారు. ఇంత పెద్ద పొడవు ఉన్న కుబుస ఇదే మొదటిసారి అని తెలిపారు. ఈ కుబుసాన్ని కళాశాలలో భద్రపరచనున్నట్లు ప్రిన్సిపాల్ డా. అప్పియచిన్నమ్మ తెలిపారు.



ఇటువంటి అరుదైన అంశాలతో కళాశాలలో మ్యూజియం ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు తెలిపారు. భారతదేశం లో ఇప్పటివరకు పాముల కుబుసాన్ని భద్రపరిచే మ్యూజియంలు లేవని తెలిపారు. సాధారణంగా ఈ కుబుసాలను ఆభరణాల తయారీలో ఉప యోగిస్తారు. వీటిని ఇళ్లలో అలంకరణ వస్తువులుగా కూడా వాడవచ్చు. దీనిని సేకరించడం, భద్రపరచడం అత్యంత కష్టమైన, సున్నితమైన పని అని సదాశివయ్య తెలిపారు. దీనిని భద్రపరచడంలో పరిశోధక విద్యార్థులు రమాదేవి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రాహుల్, ఇందు, అచల పాల్గొన్నారు.

## బాలికల హాస్టల్ నిర్మాణానికి కృషిచేస్తా

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 20 (ప్రభాతవార్త):** ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు కావాల్సిన వసతి గృహాలు నిర్మాణానికి కృషి చేస్తానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పలు సంఘాల నాయకులు టిపిసిసి స్పోక్స్ పర్సన్, అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో చదివే బాలికలకు అన్ని వసతులతో కూడిన వసతి గృహం ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఎస్సీ బాలికల హాస్టల్, ప్రైవేట్ భవనంలో ఎలాంటి వసతులు లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి సంఘాల నాయకులు తీసుకుని వెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే యెన్నం మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా వసతి గృహాలు నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మారుతి, సీతారాం, కమలాకర్ మాదిగ, దేవరాజ్, లక్ష్మణ్, శేఖర్, రాము, మధు, బాలు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు అభిమన్యురెడ్డి ఆర్థిక సాయం



**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 20 (ప్రభాతవార్త):** ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ భరోసానిస్తూ ఆపన్నహస్తము అందిస్తున్నారు బిఆర్ఎస్ యువనేత, దొండ్లపల్లి ఎంపిటిసి చించోడు అభిమన్యురెడ్డి. రాజాపూర్ మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామంలో చెన్నపల్లి పెద్ద బాలయ్య (57) అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న అభిమన్యురెడ్డి బాధిత కుటుంబానికి సంతాపం తెలిపి అంత్యక్రియల ఖర్చుల నిమిత్త కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెంటయ్య, ఎంపిటిసి శేఖర్‌గౌడ్, ఉపసర్పంచ్ వెంకటయ్యగౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నారాయణగౌడ్, మాజీసర్పంచ్ నర్సింలు, వార్డు మెంబర్ రాములు, వార్డు మెంబర్ రాజు పాల్గొన్నారు. అదేవిధంగా రాజాపూర్ మండలంలోని అగ్రహారం పొట్లపల్లి గ్రామానికి చెందిన చాకలివెంకటయ్య (75) అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న అభిమన్యురెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో భరత్‌రెడ్డి, శ్రీరాములు, సత్యనారాయణ, శ్రీను, ఆంజనేయులు, సురేందర్, యాదగిరి, చంద్రమౌళి, యాదగిరి, యాదయ్య, కల్లెపల్లి గ్రామ అధ్యక్షుడు శ్రీను, గ్రామస్తులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంక్రీట్ మిక్సింగ్ పాయింట్‌ను మూసివేయండి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి20 (ప్రభాతవార్త):** జడ్చర్ల మండలంలోని మాచారం గ్రామంలో నూతనగా ఏర్పాటు చేస్తున్న కాంక్రీట్ మిక్సింగ్ పాయింట్ వల్ల దుమ్ము, ధూళి విపరీతంగా వస్తుందని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డికి శనివారం విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తక్షణమే స్పందించి గ్రామంలోని కాంక్రీట్ మిక్సింగ్ పాయింట్ దగ్గరికి వెళ్లి అక్కడ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఎలాంటి పర్మిషన్ లేకుండా నిర్మిస్తున్న కాంక్రీట్ మిక్సింగ్ పాయింట్‌ను వెంటనే నిలిపివేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీచేశారు. ఎమ్మెల్యే నిర్ణయంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## వనపర్తి కలెక్టరేట్‌లో భూసేకరణ ఫైల్స్ మాయం!

- రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ,భూసేకరణ అధికారి వెంకటేశ్వర్లు
- ఆరుగురు అవుట్ సోర్సింగ్ సిబ్బందిపై కేసు నమోదు చేసిన పోలీసులు

**వనపర్తి ప్రతినిధి, జనవరి 20, (ప్రభాతవార్త):** వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాకు సంబధించిన భూసేకరణ ఫైల్స్ మాయమయ్యాయి. ఇందుకు సంబంధించిన ఫైల్స్ మాయం అయినట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ అధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం ఆరుగురు అవుట్ సోర్సింగ్ సిబ్బందిపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ నాగన్న తెలిపారు. ఫైల్స్‌కు సంబంధించిన పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది అందుకోసం పలుమార్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ అధికారికు ఫోన్‌లో సంప్రదించగా ఫోన్‌లిఫ్ట్ చేయడం లేదు.

## నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్‌కు అర్హత

**వీపనగండ్ల, జనవరి20, (ప్రభాతవార్త):** మండలంలోని కల్వరాల్ల గ్రామానికి చెందిన బండారు నరేంద్ర ఎస్ జి టి ఉపాధ్యాయుడు యు జి సి ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ నెట్ లో పొలిటికల్ సైన్స్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్ కు అర్హత పరీక్షకు ఎంపిక అయినట్లు బండారు నరేంద్ర తెలిపారు. ఆయన ఇటీవల ఈ అర్హత పరీక్షను వ్రాసినట్లు తెలిపారు. ఈ పరీక్ష శనివారం నాడు రిజల్టు విడుదల చేశారు ఇందుకుగాను ఈ అర్హత పరీక్ష ద్వారా పిహెచ్చి చేయడానికి గాని వివిధ రకాల పోస్టులకు అర్హత సంపాదించవచ్చు ఉంటుందని. ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అయితే కల్వ రళ్ళ గ్రామానికి చెందిన విద్యార్థులు చదువులో ముందు వరుసలో ఉంటున్నారు అనే దానికి ఈ గ్రామ విద్యార్థులు ఆదర్శమని గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ఖిల్లాలో జాతీయ బాలికల దినోత్సవం

**ఖిల్లాఘనపురం, జనవరి 20, (ప్రభాతవార్త):** బాలికల్లో అక్షరాస్యతను పెంచాలని గణపురం గ్రామ సర్పంచ్ వెంకటరమణ అన్నారు. శనివారం జాతీయ బాలిక దినోత్సవం 2024 వారాంతర ఉత్సవాల సందర్భంగా భేటీ పడావో బేటి బచావో గ్రామ సభను ఏర్పాటు చేశారు. బాలికలు చదువుకుంటే ఇంటిలిపాది అక్షరాస్యతలో ముందు ఉండడానికి బాలికలు కృషి చేస్తారని చెప్పారు. బాలురు బడి మధ్యలో మానేయకుండా ఉపాధ్యాయులు అధికారులు పిల్లల తల్లిదండ్రులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. బాలికలపై లైంగిక దాడులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా మహిళా సాధిక కోఆర్డినేటర్ ఎస్ భాస్కర్ మాట్లాడుతూ పిల్లల బాధ్యత పాఠశాల ఉపాధ్యాయులతో పాటు తగిన చర్యలు తీసుకోవాలని వారిని సరైన మార్గంలో నడుచుకునే విధంగా తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలన్నారు బాలురను ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే 1098,100,181, నంబర్లకు ఫోన్‌కాల్ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి రవితేజ జండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి సుమ ఉపాధ్యాయులు బాల బాలికలు పాల్గొన్నారు.

## 22న జంతు సంరక్షణపై వ్యాసరచన పోటీలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 20 (ప్రభాతవార్త):** జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, కేజీబీవీ మరియు మోడల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాలుష్య నివారణ చర్యలు ప్రకృతికి, జంతువులకు ఏ విధంగా సహకరిస్తాయో వివరించడం, ప్రతి పాఠశాల నుంచి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి యొక్క వ్యాసరచనకు సంబంధించిన పేపర్లను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సోమవారం సాయంత్రం 5 గంటల లోపు జిల్లా సైన్స్ అధికారికి అందించాలని డీఈఓ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇంటింటికి శ్రీరాముడి అక్షింతలు

**బాలానగర్, జనవరి 20 (ప్రభాతవార్త):** బాలానగర్ మండల పరిధిలోని సూరారం గ్రామంలో శనివారం ఉదయం అయోధ్య శ్రీరాముడి అక్షింతలు ఇంటింటికి అందజేయడం జరిగిందని గ్రామ పెద్దలు, నాయకులు తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషాన్నిస్తుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పూలమోని నర్సింలు, డిప్యూటి సర్పంచ్ లింగం, దుబ్బకృష్ణ, శేఖర్ సతీష్, యాదయ్య, నర్సింలు, నందు పాల్గొన్నారు.

## అభిమన్యురెడ్డి ఆర్థికసాయం

**రాజాపూర్, జనవరి 20 (ప్రభాతవార్త):** రాజాపూర్ మండల పరిధిలోని ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చెన్నవెల్లి పెద్ద బాలయ్య (57) అనారోగ్యంతో మరణించారు. విషయం తెలిసిన బిఆర్ఎస్ పార్టీ యువనేత అభిమన్యురెడ్డి మృతికి సంతాపం తెలిపి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం మృతుని కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ పెంటయ్య, ఎంపిటిసి శేఖర్‌గౌడ్, ఉపసర్పంచ్ వెంకటయ్యగౌడ్, మాజీ సర్పంచ్‌నర్సింలు, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నారాయణగౌడ్, వార్డు సభ్యులు రాములు, రాజు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముగిసిన వట్టెం వెంకన్న అధ్యయనోత్సవాలు

**బిజినేపల్లి, జనవరి 20 (ప్రభాతవార్త):** వట్టెం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రతిఏటా నిర్వహించే పవిత్ర అధ్యయనోత్సవాలు శనివారం అత్యంతవైభవంగాముగిశాయి. దేవస్థానాచార్యులు సముద్రాల శ్రీమన్నారాయణ ఆచార్యులు, ప్రధాన అర్చకులు కారంపొడి కృష్ణమాచార్యుల నేతృత్వంలో ప్రత్యేక బృందం శనివారం సాయంత్రం అల్వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అధ్యనోత్సవాలను ముగించారు. అధ్యయనోత్సవాలు కైంకర్యపరులు, ఉమ్మడి జిల్లా వికాస్ తరంగిణి కో ఆర్డినేటర్ బండారురాజశేఖర్ దంపతులు, కొర్ర చంద్రారెడ్డి దంపతులు సందడి దంపతులు, వికాస తరంగిణి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 20 (ప్రభాతవార్త):** నాగర్‌కర్నూల్ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు నాగర్‌కర్నూల్ డీఈఓ గోవిందరాజులు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో లిటిల్ ఫ్లవర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, బిజినపల్లి జెడ్పీ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్ష కేంద్రాలను డీఈఓ గోవిందరాజులు ప్రభుత్వ పరీక్షలు నిర్వహణాధికారి రాజశేఖర్‌రావు, వెంకటేశ్వర్‌శెట్టిలు తనిఖీలు చేశారు. విద్యార్థుల పరీక్షలకు నిర్వహించిన ఏర్పాట్లను విద్యార్థుల పరీక్ష నిర్వహణను ఆయన పరిశీలించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా 26 పరీక్ష కేంద్రాల్లో 6602 మంది విద్యార్థులకు గాను 5128 మంది విద్యార్థులు నేటి జవహర్ నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. 1474 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఈఓ పేర్కొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE VIIth JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD**
**O. S. No: 3581 of 2022**

Between :
**State Bank of India** **...Plaintiff**
AND
**Bolli Venkataiah** **...Defendant**

To
**Bolli Venkataiah** S/o B Ramulu Aged 49 years, Occ: Employee, R/o C-34, Ramana Gadda, Gandeed Village, Mabubnagar 509360.

**NOTICE**

Take notice that the plaintiff bank filed the above suit for recovery of amount against the defendant and the said suit is stands posted for your appearance on **27.01.2024.** Hence your are hereby directed to appear before the said court on **27.01.2024 at 10.30 AM** personally or through an advocate failing which the matter will be heard in your absence.

// By order of the Court //

**B. Sriram Kartik**
**S. Kishore,**
**Advocates**
Plot No.22, Sri Sai Nagar Colony, Road No.4, GSI Post, Hyderabad-500068.